సంపుటం 11 సంచిక 268

స్థాపితము 1925 రిజిష్టరు నం H 45

గోలకొండపత్రిక

హైద్రాబాద్ 8-10-1958 బుధవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు 7 నయాపైసలు

ఆరేసి గంటలకొక రైల్వే బోగీ తయ్యారీ

మద్రాసు, అక్టోబరు 7

ఫ్యాక్టరీ పని చేస్తున్న సమయంలో ప్రతి ఆరు గంటలకొక రైల్వే బోగీ చొప్పున పెరంబూర్‌లోని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి సాగు తున్నది.

ఈ ఉత్పత్తి వేగం కొనసాగించబడితే ఏడాదికి 350 బోగీలు తయారు కావాలన్న టార్గెట్ 1961 నాటికి సాధించబడగలదని భావించబడుతున్నది. ఇప్పటి వరకూ స్థితియేటా విధింపబడిన టార్గెట్లను మించి 28 శాతం వరకూ అధికోత్పత్తి జరుగుతున్నది. (యు. పి. ఐ)

నాల్గేళ్ల తర్వాత మళ్లీ నేటికి తొలకలయిక

న్యూఢిల్లీ, అక్టోబరు 7

దక్షిణాఫ్రికా భారతీయుల సమస్యపై ఉత్తర దక్షిణ ధ్రువాలుగా తయారైన భారత, దక్షిణాఫ్రికా దేశాల సంబంధాలు 1954 లో తెంపిన తర్వాత నుండి ఇప్పటి వరకూ కలియని ఉభయ దేశాల ప్రముఖులు నేడు ఢిల్లీలో మొట్టమొదటి సారిగా కలిసి విందులో పాల్గొన్నారు.

ప్రస్తుతం ప్రపంచబ్యాంకు– అంతర్జాతీయ ద్రవ్యనిధి– అంతర్జాతీయ ఆర్థిక కార్పొరేషన్ల సమావేశాల సందర్భంగా ఢిల్లీలోఉన్న దక్షిణాఫ్రికా ఆర్థిక మంత్రి నేటి సాయంత్రం భారత ప్రధాని నెహ్రూతో కలిసి భుజించాడు. (యు. పి ఐ)

బడుగుదేశాలకు భారంకాకుండా ద్రవ్యనిధి స్తోమత హెచ్చింపు

బొంబాయి, కలకత్తా నగరాలకు వలె హైద్రాబాద్ అభివృద్ధి

కార్పొరేషన్ 'మాస్టర్‌ప్లాన్'కు ప్రారంభోత్సవం చేస్తూ గవర్నర్ సచార్ ఉద్బోధ

హైద్రాబాదు, అక్టోబరు 7

హైద్రాబాద్ నగరానికి మాస్టర్ ప్రణాళికకు రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ నేడిక్కడ చార్మినార్ వద్ద హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రారంభోత్సవం చేశారు. చరిత్రను ప్రతిబింబిస్తూ మన ప్రాచీన ఔన్నత్యము, సంస్కృతి, సాంప్రదాయాల్ని తెలియజేసే ప్రాచీన కట్టడాలను, శిల్పసంపదను పరిరక్షించవలసిందిగా అధికారులకు, ప్రజలకు గవర్నర్ విజ్ఞప్తి చేశారు.

తమ సమస్యల పరిష్కారానికి పరిపాలకులతో సహకరించి పురోగమన పథాన్ని చేరాలని ప్రజలకు గవర్నర్ విజ్ఞప్తి చేశారు. సంక్షేమ కార్యక్రమాలన్నిటినీ ఒక్క ప్రభుత్వమే చేపట్టలేదు. హైద్రాబాద్ ప్రజలు కార్పొరేషన్ యీ మాస్టర్ ప్రణాళికను అమలు జరపడంలో సహకరించి బొంబాయి, మద్రాసు, కలకత్తాల వంటి మహానగరంగా హైద్రాబాద్ రూపొందేటట్లు దోహదం చేయాలని గవర్నర్ విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని నగరంగా ఉన్నతస్థాయికి రావడానికిగాను హైద్రాబాద్ ఎంతో అభివృద్ధి చెందవలసి ఉన్నదని గవర్నర్ అన్నారు. బొంబాయి, మద్రాసు, కలకత్తాలు వ్యాపార రంగంలో పురోగమించగా హైద్రాబాద్ గత చరిత్ర, సంస్కృతులలోనే పేరు సంపాదించినది.

ఈ మాస్టర్ ప్రణాళికకు పెద్దవిరాళం యిమ్మని కార్పొరేషన్ నిజాంను కోరవచ్చునన్నారు. హైద్రాబాద్ నగరాన్ని నిర్మించిన నిజాం కార్పొరేషన్ తల పెట్టిన యీ పథకాల్ని అమలు జరపడంలో తన సహాయాన్ని కాదనడు.

మురికివాడల్ని నిర్మూలించాలనీ, ప్రతి పౌరుడూ తన పరిసరాల్ని పరిశుభ్రంగా ఉంచుకొంటూ సమీప వాతావరణాన్ని కూడ ఆరోగ్యకరంగా ఉంచుట తనధర్మంగా ఎంచాలనీ గవర్నర్ అన్నారు. ఎవరైనా ఒకరు చేసిన తప్పును సమాజం సరిదిద్దవచ్చు. సత్వర పురోభివృద్ధికిగానుసుహృద్భావ వాతావరణాన్ని నెలకొల్పాలి, మునిసిపల్ కార్పొరేషన్ అనుమతిని పొందకుండా కొందరు ప్రజలు యిండ్లను నిర్మించడాన్ని విమర్శిస్తూ అది మంచి పనికాదన్నారు. కార్పొరేటర్లు తమ తమ నియోజక వర్గంలో ప్రజలతో సన్నిహితంగా మెలగుతూ వారివిశ్వాసాన్ని, సహకారాన్ని పొందాలని గవర్నర్ విజ్ఞప్తి చేశారు.

శ్రీ వి. బి. రాజు హామీ

ప్లానింగుమంత్రి శ్రీ వి. బి. రాజు యీసభలో ప్రసంగిస్తూ యీ ప్రణాళికను అమలు జరపడంలో ప్రభుత్వం అన్నివిధాలా సహకరిస్తుందని కార్పొరేషన్‌కు హామీ యిచ్చారు. అభివృద్ధి పనులకు దీర్ఘకాలిక ఋణాలకయి కార్పొరేషన్ ప్రభుత్వంతో చర్చలు ప్రారంభించవచ్చునన్నారు.

ఆంధ్రప్రాంతం నుండి విపరీతముగా నగరానికి జనం రావడంతో గృహవసతి సమస్య తీవ్రరూపం దాల్చుతున్నది సహకార కృషితోనే దీన్ని పరిష్కరించాలి గృహయజమానులు కిరాయదార్ల ఆరోగ్య అవసరాలతో నిమిత్తం లేకుండా యిండ్లను నిర్మించడం పట్ల ఆయన విచారం వెలిబుచ్చారు. క్రమబద్ధంగా యిండ్లు నిర్మించబడేటట్లు చూడాలని ఆయన కార్పొరేషన్‌ను కోరారు.

ఉభయనగరాలకు నీటిసరఫరా పథకాన్ని ప్రభుత్వం ఆమోదించినదనీ, త్వరలో అది అమలు జరుగుతుందనీ శ్రీరాజు వెల్లడించారు.

సభాధ్యక్షత వహించిన మేయర్ శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్ అంతకు ముందు సభికులకు స్వాగతం చెప్పారు. చీఫ్ టౌన్‌ప్లానర్ శ్రీ ఫియాజుద్దీన్ మాస్టర్ ప్రణాళికను వివరించారు. డిప్యూటీ మేయర్ శ్రీ గులాం మహమ్మద్ ఖాన్ లోథీ వందన సమర్పణం గావించారు.

ఆర్గురు ఆడజేబుదొంగల అరెస్టు

న్యూఢిల్లీ, అక్టోబరు 7

ఒక యువతిని అపహరించి ఆమెను బలవంతంగా చెరచిన నేరానికి ఢిల్లీ అసిస్టెంట్ సెషన్స్‌జడ్జి శ్రీ సి జి సూరి గోపాల్ సింగ్, బసంత్ సింగ్ అనేవారికి వరసగా మూడేండ్లు. ఒక సంవత్సరం కఠిన శిక్షను విధించారు.

ప్రాసిక్యూషన్ కథనంప్రకారం గోపాల్ సింగ్, ఆబాలిక ఒకేయింటిలో ఉండేవారు. ఆ బాలిక తలిదండ్రులు లేనప్పుడు ఆతడు బాలికదగ్గరకు వెళ్ళి రామలీలా గ్రౌండ్సుకు తీసుకొని రమ్మని తలిదండ్రులుచెప్పినట్లు మోసం చేసి ఆ మెను తీసుకొనివెళ్ళాడు. దారిలో బసంత్ సింగ్ కలసి ఆ మెను యిద్దరూ గదేశ్‌పూర్‌కు తీసుకొని వెళ్లి గోవిందర్ కార్ అనేఆ మె (బసంత్ సింగ్ సోదరి) యింటిలోపెట్టి ఆ మెను చెరచారు. కాని జడ్జి గోవిందర్ కార్‌ను విడుదలచేశారు.

ఆడదొంగలు

కళావతి, కమల, మాయ మున్నగు జేబుదొంగలైన ఆర్గురు స్త్రీలను ఢిల్లీ పోలీసులు అరెస్టుచేశారు. అందు కళావతి బస్ స్టాండ్ పార్కువద్దగల బస్ స్టాండ్‌లో శనివారంనాడు శ్రీ మతి సుర్జిత్ కార్ పర్సును అపహరిస్తుండగా పట్టుబడింది. సుర్జిత్ కార్ తనపర్సును అపహరించిన కళావతి చేతిని పట్టుకొనగానేపోలీసులు వచ్చారు. ఆ మెనుఆ మె వెనుకనున్న మరో ఐదుగురిని పోలీసులు అరెస్టుచేశారు. వారు క్యూలో ఎందుకున్నదీ చెప్పలేకపోయారు.

గోవధను నిషేధిస్తూ శాసనం

ఆంధ్రప్రదేశ్‌లో యిరకాలమోదించబడనందుకు విమర్శ

హైద్రాబాద్, అక్టోబరు 7

ఆవు జాతిచిహ్నం అయినందున "వెంటిమెంటల్"గానే గోవధనునిషేధించాలని జనసంఘం అభ్యర్థిస్తున్నదని భారతీయ జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాల్ ఉపాధ్యాయ అన్నారు.

సుప్రీంకోర్టు తీర్పుతరువాతకూడ గోహత్యను నిషేధిస్తూ శాసనాన్ని చేయడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జాప్యంచేస్తున్నందుకు శ్రీ ఉపాధ్యాయ నేటి విలేఖరులగోష్ఠిలో తీవ్రంగా విమర్శించారు.

గోవధను నిషేధించే శాసనాలులేని రాష్ట్రాలలో ప్రజాభిప్రాయాన్ని కోడీకరించడానికి ప్రయత్నం జరపాలని ఆయన పేర్కొన్నారు ఈవిషయమై జాప్యం జరగడం వాంఛనీయం కాదన్నారు (యు పి.ఐ.)

17వేలమంది కేంద్రోద్యోగుల హిందీ అభ్యసనం

న్యూఢిల్లీ, అక్టోబరు 7

జాతీయభాష నేర్చుకోవడంలో హాయపడేందుకు గాను కేంద్ర ప్రభుత్వం తరపున వివిధ ప్రదేశాల్లో నిర్వహింపబడుతున్న హిందీ తరగతుల్లో 17 వేలకుపైగా కేంద్ర ప్రభుత్వోద్యోగులు హిందీ నేర్చుతున్నారు.

ఆర్థిక నిపుణుల సమావేశంలో శ్రీ ముర్రార్జీ అభ్యర్థన

మానవజాతికి ఇండియా ఆశారేఖఅని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుని ఉద్గడింపు

న్యూఢిల్లీ, అక్టోబరు 7

అసలే ఆర్థికావకాశాలు తక్కువై అభివృద్ధి చెందజాలక పోతున్న దేశాలకుమాత్రం భారంకాకుండా ఉండేట్లు అంతర్జాతీయ ద్రవ్యనిధి స్తోమతను తప్పక అధికం చేయవలసిందేనని నేడు ఆర్థిక నిపుణుల సమావేశంలో ప్రసంగిస్తూ భారత ప్రతినిధి శ్రీ ముర్రార్జీ దేశాయి అన్నారు. బడుగురాజ్యాలకు కష్టం కాకుండా నిధికి సభ్యత్వ రాజ్యాల కోటాలను మార్చాలని పలువురు కోరారు.

కెనడా ఆర్థికమంత్రి ఫ్లెమింగ్ మాత్రం అంతర్జాతీయ ద్రవ్యనిధి సంపత్తిని కనీసం 50 శాతం పెంచాలన్నారు.

ద్రవ్యనిధి సంపత్తిని అధికంచేసే సమస్యను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుసమాలోచించాలని నేడుఅమెరికా ప్రతినిధి తెచ్చినప్రతిపాదనకింగంటలచర్చ ఆనంతరంఏకగ్రీవంగాఆమోదించబడింది ఈ చర్చలో 20 దేశాల ఆర్థిక నిపుణులు పాల్గొన్నారు.

భారత ప్రతినిధి కేంద్రార్థికమంత్రి శ్రీ ముర్రార్జీదేశాయి ప్రసంగిస్తూ ఇటీవలగా అంతర్జాతీయరంగంలో ఆర్థిక సహకారం బ్రహ్మాండంగా పెరిగిందనీ అంతర్జాతీయ ద్రవ్యనిధి ఇందుకు ఎంతగానో కృషి చేసిందనీ ఇకముందు కూడా సమర్థవంతంగా ఇది ఇతోధిక కృషి సాగించాలనీ అన్నారు.

పంచవర్ష ప్రణాళిక

భారతదేశ ద్వితీయ పంచవర్ష ప్రణాళికను గురించి ప్రస్తావించి శ్రీ ముర్రార్జీదేశాయి అభివృద్ధి చెందుతున్న దేశం స్వీయ సంపత్తి మీదనే ఆధారపడాలికనుక భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలూ తలపెట్టిన పన్నుల ప్రతిపాదనల ద్వారా ఐదేళ్ల కాలంలో రెండు మిలియన్ డాలర్ల ఆదాయం ఉంటుందని అంచనా వేశారనీ మొదటి ప్రణాళికా కాలంకన్న ఈ ప్రణాళికా కాలంలో ప్రభుత్వాదాయం 50 శాతం అధికంగా ఉంటుందని కూడా భావిస్తున్నామనీ తెలిపారు లోటుదారీ బడ్జెటు విధానం వల్ల పరిమాదాన్ని గుర్తించి చాల జాగ్రత్త వహిస్తున్నామని కూడా ఆయన అన్నారు. ఆవసరాలకు మించి నిలువ చేసుకోడానికి అవకాశాలు లేని భారతదేశంలో కలసిన ధనమంతా చేకూర్చడం కష్టమేనని శ్రీ ముర్రార్జీఅన్నారు. దేశంలో ఆహారధాన్యాల ధరల పెరుగుదల పరిస్థితికూడా ఆయన వివరించి ఆందోళన చేసేదే అవసరం లేదన్నారు.

యూజిన్ బ్లాక్ ప్రసంగం

గవర్నర్ల బోర్డు సమావేశంలో ప్రపంచబ్యాంకు అధ్యక్షుడుయూజిన్ ఆర్. బ్లాక్ ప్రసంగిస్తూ మానవజాతికి ఇండియా ఆశారేఖఅని ఉద్గడించాడు- బడుగురాజ్యాలఅభివృద్ధికృషి ప్రోత్సాహకరంగా ఉందనీ యీ వెనుకబడిన దేశాలను అభివృద్ధిచెందిన దేశాలు సాయపడాలనీ అన్నాడు. ఇండియా విషయంలో ఆది తానుచేసిన ఋణాలు తీర్చడానికి అవసరమైనంత విదేశీ మారకద్రవ్యం సాధించలేక పోవచ్చునని ఆయనఅనుమానంవ్యక్తపరిచాడు. కాలువ నీటి తగాదాను ప్రస్తావించి యూజిన్ బ్లాకు ను ఒకఒప్పందాన్ని

[4 వ పేజీ చూడుము]

పాకిస్తాన్‌లో అవామీ లీగ్ మంత్రుల రాజీనామా

గత వారంలోనే చేరిన వీరి ఉపసంహరణకు పోర్టుఫోలియోల పునర్విభజన కారణం

కరాచీ, అక్టోబరు 7

పాకిస్తాన్ మంత్రివర్గంలో గత వారంలో చేరిన అవామీలీగ్ పార్టీ సభ్యులు ఈవేళ సాయంత్రం పాక్ మంత్రుల పోర్టుఫోలియోల పునర్విభజన తరువాత రాజీనామా లిచ్చారు. ఇలా అవామీలీగ్ పాక్ మంత్రివర్గంనుండి వైదొలగడం వలన 10 మాసాల క్రితమే ఏర్పడిన నూన్ ప్రభుత్వానికి దెబ్బతగులవచ్చునని అభిజ్ఞులు అనుమానిస్తున్నారు.

పాకిస్తాన్ ప్రధాని కార్యాలయం నుండి యీ సాయంత్రం మంత్రివర్గ సభ్యుల పోర్టు ఫోలియోల మార్పు ప్రకటించబడింది.

ప్రస్తుత ఏర్పాటు ప్రకారం ఆర్థికశాఖ అంజదలీయే నిర్వహిస్తాడు. అవామీలీగ్ తన ప్రతినిధికి ఇవ్వబడాలని కోరుతున్న వాణిజ్యశాఖ కె ఎస్. పార్టీ ప్రతినిధి హామీదుల్ హక్‌కు యివ్వబడినది.

పాకిస్తాన్ ప్రధాని ఫిరోజ్ ఖాన్ నూన్ రక్షణ, కాశ్మీర్ వ్యవహారాలు భరిస్తూ వ్యవహారాలను చేపట్టాడు. అబ్దుల్ రషీద్‌ఖాన్ విదేశాంగ వ్యవహారాలు చూస్తాడు.

అవామీలీగ్ మంత్రులు రాజీనామా ఇచ్చినప్పటికీ బయట ఉండి వచ్చే ఫిబ్రవరిలో జరిగే జనరల్ ఎన్నికలవరకూ నూన్ ప్రభుత్వాన్ని బలపరుస్తారని అవామీలీగ్ కార్యదర్శి ముజిబర్ రహమాన్ అన్నాడు. తూర్పు పశ్చిమ పాకిస్తాన్ ప్రతినిధుల మధ్య కొన్ని అంగీకృత నిబంధనల ప్రకారం పోర్టుఫోలియోలు విభజించడానికి నూన్ చాలా తిప్పలు పడుతున్నట్లు ముజిబర్ రహమాన్ పేర్కొన్నాడు.

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ సూచన

సరిహద్దు కల్లోలాల ప్రదేశానికి చెందిన ఒక గ్రామంలో జరిగిన బహిరంగసభలో నేడు ప్రసంగిస్తూ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ పశ్చిమ పాకిస్తాన్ ఏకయూనిట్‌ను గురించి పంజాబు, సింధు, వాయవ్య సరిహద్దు రాష్ట్రం, ఇతర పశ్చిమ పాకిస్తాన్ భాగాలకు చెందిన నాయకులతో చర్చలు జరుపవలసిందిగా ప్రెసిడెంటు మీర్జాను కోరాడు.

నానాటికిపాకిస్తాన్ రాజకీయ–ఆర్థిక పరిస్థితులుదిగనాసల్లుతున్నాయని గఫారుఖాన్ విమర్శించాడు. పశ్చిమపాకిస్తాను ఏకయూనిట్‌ను రద్దుచేస్తేనే యీ సమస్యలు పరిష్కారమౌతాయని ఆయన చెప్పాడు.

మాజీ ప్రధాని చౌధరీ మహ్మదలీ మాత్రం ఒక ప్రకటనచేస్తూ పాకిస్తాన్ వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌ను అరెస్టు చేయాల్సిందిగా కోరాడు.

కమ్యూనిస్టు ఎం. పి. శ్రీ హీరేన్ ముఖర్జీ అనారోగ్య కారణం వల్ల హైదరాబాదుకు రావడం లేదు కాగా ఆయనకు హైద్రాబాద్‌లో యేర్పాటుయిన కార్యక్రమాలన్నీ రద్దయ్యాయి.

బాండుంగ్ దేశాల ఆర్థిక సమావేశం

బహుశా వచ్చేసంవత్సరం మొదట్లో కొలంబోలో, అక్టోబరు 7

ఆసియా-ఆఫ్రికా దేశాల ఆర్థిక సమస్యలను పరిశీలించేందుకు వచ్చే యేడాది మొదట్లో కొలంబోలో బాండుంగ్ రాజ్యాల సమావేశం జరుగగలదని తెలుస్తున్నది.

ఈ బాండుంగ్ దేశాల ఆర్థికసమావేశం జరుగాలని రెండేళ్లక్రితం ఢిల్లీకి కొలంబోరాజ్యాల సమావేశం సందర్భంగా వచ్చినప్పుడు సింహళ ప్రధాని బండారు నాయకే సూచించారు. అప్పటి తన సూచన మేరకు ఆయన బాండుంగ్ రాజ్యాలకు లేఖలువ్రాస్తూ ఆ సమావేశ ఆవశ్యకతను పేర్కొన్నారని తెలుస్తున్నది. (యు.పి ఐ)

వరద బాధితులకోసం జరిగిన వసూళ్లు సొంతానికి వాడకం!

మంథెన జాతీయవికాస కేంద్ర వ్యవహారాల్లో లంచగొండితనం కూడా

మంథెన, అక్టోబరు 7

గోదావరి నది వరదల వల్ల కడెం డాంకు గండ్లుపడి సమీప గ్రామాల పశువులు నష్టపోయిన సందర్భంగా మంథెనలోని వరద బాధితులకు అందజేయడానికి సేకరించబడిన కొన్ని ఆహార పదార్థాలు, కొంత ధనం కొందరు సొంతానికి వినియోగించుకున్నట్లు తెలుస్తున్నది.

జిల్లా సోషల్ సర్వీసు శాఖవారు పెద్దపల్లి మున్సిపల్ అధ్యక్షుడు శ్రీ అమర్‌చంద్ వరద బాధితులకై సేకరించిన బియ్యం, డబ్బు పంపిణీ నిమిత్తం మంథెన పురపాలక సంఘాధ్యక్షులకు, తాలూకా కాంగ్రెసు కార్యదర్శికి ఇచ్చారనీ అవి పూర్తిగా వరద బాధితులకు వినియోగింపబడలేదని మంథెన ప్రజలు మాకొక లేఖ వ్రాస్తూ తెలిపారు.

ఇంతేకాక జాతీయ వికాస కేంద్రమునకు సంబంధించిన సబ్సిడీ బావులు, తకావీ అప్పులు మంజూరీ అయినప్పుడు అందులో నాల్గుశాతం లంచాలుగా స్వీకరించడం ఇక్కడ పరిపాటి అయిందనికూడా యీ లేఖలో వ్రాయబడింది. పైఇరువురు మంత్రి ఎం.ఎల్.ఏ మరొకరు కలిసి ప్రజల నుండి దరఖాస్తులు తీసుకొని కమిటీలో ప్రతిపాదించి ఆమోదింపజేసి అందుకుగాను లంచాలు పొందుతుంటారట. కాగా వీరికి చెందిన దరఖాస్తులే మూడువంతులు మంజూరికి నోచుకుంటాయట.

ఇటువంటి చర్యలవల్ల యీమధ్య తాలూకాకాంగ్రెసు కార్యదర్శిపదవి నుండి తొలగింపబడ్డారని కూడా లేఖలో వ్రాయబడింది రెండునెలలక్రితం వీరు హైద్రాబాదుకువెళ్ళి ఎం.ఎల్.ఏ క్వార్టర్సులో మకాంపెట్టి 15 దినాల్లోనే 1200 వ్యయపరిచినట్లుకూడా లేఖలో ఉదాహరించారు.

ఇటువంటి ప్రజాసేవకుల ఆయవ్యయాలు, ప్రవర్తనలపట్ల అధికారులు శ్రద్ధవహించి చర్యలు తీసుకోవాలని కూడా అభ్యర్థించబడింది.

.....

లక్నో నగరానికి గోమతీ నది వరదనీటి తాకిడి

అంతటా మోకాటి లోతు నీరు

లక్నో, అక్టోబరు 7

గత మూడు దినములుగా అధిక వర్షాలవల్ల పొంగుతున్న గోమతీనది నీరు యీ వేళ లక్నో నగరంలో ప్రవేశించినందున పల్లపు ప్రాంతాలన్నీ మునిగిపోయాయి. నగరంలో రోడ్లమీద మోకాటిలోతు నీరు పారుతున్నది.

మోతీమహల్ ప్రాంతంలో ఒక పెద్ద సరస్సు లాగా తయారైంది. లక్నో విశ్వవిద్యాలయమంతా నీటి ముంపుపాలైనందున కాలేజీలు మూసివేయబడ్డాయి.

ఈ వేళ మధ్యాహ్నం గోమతి నది వరద మట్టం ప్రమాద స్థాయి కన్నా రెండున్నర అడుగులు ఎక్కువగా అంటే 169 అడుగులు ఉంది.

ఫిరోజ్‌పూర్ జిల్లాలో అధిక వరదలవల్ల 11 వేల ఇండ్లు కూలిపోయాయనీ 1500 గ్రామాలకు చెందిన 60 వేల ఎకరాల పంటభూమి నీటమునిగిపోయిందనీ కూడా తెలుస్తున్నది. (యు. పి ఐ)

ఆంధ్ర ప్రదేశ్ ఫిలిం ఎగ్జిబిటర్ల ప్రథమ మహాసభ విజయవాడలో నవంబరు 30 నజరపడానికి ఇక్కడ జరిగిన ఆంధ్ర – తెలంగాణా ఫిలిం ఎగ్జిబిటర్ల సమావేశంలో నిర్ణయించబడింది.

దేశంలో అవినీతి నేరాల పెరుగుదల

నిరుడు 1526మంది ఉద్యోగుల్ని విచారించి లక్షన్నర జరిమానా విధించారట

న్యూఢిల్లీ, అక్టోబరు 7

దేశీయాంగ మంత్రిత్వశాఖకు చెందిన ప్రత్యేక పోలీసు శాఖ నిరుడు 1526 మంది ప్రభుత్వోద్యోగులపై కేసులు దర్యాప్తు చేసిందని ఆ శాఖ విడుదల చేసిన వార్షిక నివేదికనుబట్టి తెలుస్తోంది. వారిలో 287 గురు గెజిటెడ్ ఆఫీసర్లుకూడా ఉన్నారు.

ఈ కేసులను విచారణ జరిపి న్యాయస్థానాలు మొత్తం 1,50,000 రూపాయల జరిమానాలను విధించాయి. అందులో ఒక నాన్ గెజిటెడ్ ఉద్యోగికి 20 వేల రూపాయల జరిమానా విధించారు.

నేరాలు మోపబడిన గెజిటెడ్ ఆఫీసర్ల వివరాలు : 41 మంది ఇంజినీర్లు, 17 గురు రైల్వే ఆఫీసర్లూ, 14 గురు మిలటరీ కమీషన్డు ఆఫీసర్లు, ఆహార, వ్యవసాయ శాఖకూ, సరఫరా, డిస్పోజల్ శాఖకూ చెందిన 10 మంది డైరెక్టర్లూ, డిప్యూటీ డైరెక్టర్లూ 37 గురు మొదటి తరగతి ఆఫీసర్లూ. మరో 54 గురు రెండవ తరగతి ఆఫీసర్లు

ప్రభుత్వ శాఖలద్వారా చర్యతీసుకోబడిన కేసుల సంఖ్య 1953లో 115 కాగా 1957 లో 311 కి హెచ్చిందని కూడా యీ నివేదికలో వెల్లడించబడింది. అలాగే, వీటిలో న్యాయస్థానాలు విచారణ పూర్తిచేసి తీర్పులిచ్చిన కేసుల సంఖ్య కూడా అంతకు ముందు సంవత్సరాల నాటి సంఖ్యకంటే ఎక్కువే. ఆ సంఖ్య 224 1956 లో 186, 1955 లో 1-3. 1954 లో 215, 1953 లో 161 చొప్పున న్యాయస్థానాలు యీ కేసుల విచారణను పూర్తిచేసి తీర్పులిచ్చాయి.

లంచం పట్టడం, అవినీతి, దుష్ప్రవర్తన, సొమ్మును కాజేయడం, మోసగించడం, దొంగ సంతకాలు పెట్టడం - యీ మొదలైన దుర్వ్యాపారాలను నిర్మూలించడానికి ప్రత్యేక పోలీసు విభాగం కృషిచేస్తోంది

1957 లో యీశాఖ పట్టిన కేసుల వివరాలు:- లంచాలనేరాలు 111, అవినీతి నేరాలు 180, సొమ్ము కాజేయడం, మోసగించడం, దొంగసంతకాలు పెట్టడం— యీ నేరాలు 255 ఎగుమతి, దిగుమతి నిబంధనను ఉల్లంఘించిన నేరాలు 45.

ఎగుమతి, దిగుమతి వ్యాపారంలో మోసగించడం, దొంగసంతకాలుపెట్టడము యీ నేరాలు 272.

అంతేగాక మరో 734 ప్రాథమిక దర్యాప్తులు ప్రారంభించబడినాయి. వాటిలో 511 దర్యాప్తులపై పని పూర్తయింది.

1957 లో యీ శాఖకు దాదాపు ఒకవెయ్యి ఆకాశరామన్న ఫిర్యాదులు వచ్చాయని కూడా యీ నివేదిక పేర్కొన్నది. వాటిలో నూటికి 50 వంతుల ఫిర్యాదులు మాత్రమే దర్యాప్తు చేయదగినవని తేలింది అలాగే బహిరంగంగా వచ్చిన 1800 ఫిర్యాదులలోనూ సగంభాగం ఫిర్యాదులకు మాత్రమే ఆధారాలు ఉన్నాయని తేలింది.

లంచాలుపెట్టిన, తదితర అవినీతి నేరాల కేసులసంఖ్య 1956 లో 819, కాగా 1957 లో 1061 వరకూ పెరిగింది అంటే నూటికి 29 5 వంతులు హెచ్చిందన్నమాట.

ప్రత్యేక పోలీసుశాఖలో పనిచేస్తున్న నలుగురు ఇన్‌స్పెక్టర్లకు రాష్ట్రపతి స్వాతంత్ర్య, రిపబ్లిక్ డినోత్సవ సందర్భాలలోపోలీసులకు పతకాలు బహూకరించారని కూడా ఈనివేదికపేర్కొన్నది. అత్యుత్తమంగా పనిచేసిన నిబ్బందికీ, ఆఫీసర్లకూ, ఆశాఖఇన్‌స్పెక్టర్ జనరల్ నగదు బహుమతు లివ్వడమేగాక ప్రశంసా పత్రాలను కూడా బహూకరించారు.

.....

కేంద్రప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాలమంత్రి శ్రీహుమయూన్ కబీర్ నేటి రాత్రి 7 గంటలకు 'రిట్జ్' హోటల్‌లో రోటరీక్లబ్ సమావేశంలో ప్రసంగిస్తారు.

పాతయిండ్లను కూలగొట్టి కొత్త వాటి నిర్మాణం: యిరుకు సందుల విస్తరణ

కార్పొరేషన్ 'మాస్టర్‌ప్లాన్' లక్ష్యాలు

హైద్రాబాద్, అక్టోబరు 7

హైద్రాబాద్‌నగర మాస్టర్ ప్రణాళికకు నేడు రాష్ట్రగవర్నర్ సచార్ లాంఛనప్రాయంగా ప్రారంభోత్సవం జరిపారు ఎన్నో సంవత్సరాల క్రితం పూర్తి చేయవలసినపనిని హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ యిప్పటికి చేపట్టినదని చీఫ్ టౌన్ ప్లానర్ శ్రీ ఫియాజుద్దీన్ అన్నారు.

ఈప్రణాళికకు రు 805,858 ఖర్చౌతుంది ఆరు అర్ధసంవత్సర వాయిదాలలో తిరిగి చెల్లించేటట్లు యీడబ్బును అప్పుగా యివ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించినది

నగరంలో పాతవి, కూలిపోతున్నవి అయిన యిండ్లను కూలగొట్టి వాటి స్థానే కొత్త వాటి నిర్మించడం, యిరుకు సందుల్ని విస్తరింపజేయడం యీప్రణాళికా లక్ష్యాలు

1908 లో వచ్చిన మూసీనది వరదలు నగరాన్ని అభివృద్ధి చేయడానికి మంచి అవకాశాన్నిచ్చినా ఆ అవకాశము వినియోగించుకోబడలేదు- వేలాది యిండ్లు యిష్టమొచ్చినట్లు నిర్మించబడినవి.

మాస్టర్ ప్రణాళిక ఉండాలని 1945 లో నిర్ణయింపబడింది- కాని అప్పట్లో యిది అమలు జరగలేదు- మాస్టర్ ప్రణాళికతో బాటు మూసీ నదిని అభివృద్ధిచేయడానికి సంకల్పించబడింది- రు-40 లక్షల ఖర్చుతో ఒక భూగర్భసరస్సును నిర్మించాలనికూడ సంకల్పించబడింది-

(ఎ ఎన్ ఎస్)

పూర్తి లాభమును పొందండి

మా తగ్గింపు ధరల అమ్మకము

తక్కువలో తక్కువకు రేట్లు తగ్గింపబడని.

చీరెలు, సూటింగు యొక్క

అందమైన ఎన్నికలు.

ఫ్యాషన్స్

(A. A) పార్కులేన్, (ఫోన్: 6258) సికిందరాబాద్.

అన్నిరకముల

బట్టలు

మరియు

స్టేన్‌లెస్ స్టీల్ పాత్రలు

వి.బాలయ్య అండ్ సన్స్

కాచిగూడ రోడ్. హైద్రాబాదు. ఎ.పి.

ఫోన్: 2480

గమనిక. మాదుకాణమునకుబ్రాంచిలులేవు

ESTD 1914

అన్నిగ్రామాల కొత్తరకముల చేనేత చీరలు

నీలకంఠంనర్సిములు

చేనేత బట్టల దుకాణం

సుల్తాన్ బజారు (ఫోన్ 4907) హైద్రాబాద్. ఆంధ్ర

విదేశాలలో గాంధి జయంత్యుత్సవాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 7

మహాత్మాగాంధీకి జోహారు అర్పించడానికి అల్జెంటైన్ ప్రభుత్వరేడియో సంస్థగత రాత్రి ప్రసారం చేసిన ప్రత్యేక సంగీత కార్యక్రమంలో మహాత్ముని జయంత్యుత్సవ విశేషాలను కూడ చేర్చారు. ఈ కార్యక్రమం వందేమాతరం గీతంతో ప్రారంభమైంది. దేశభక్తి ప్రపూరితమైన అనేకగీతాలు గానం చేసిన తర్వాత రామ్‌ధున్‌తో కార్యక్రమం పూర్తియింది. ప్రముఖ అల్జెంటైన్ రచయిత విక్టోరియా ఓకాంపో మహాత్ముని గురించి యిచ్చిన ప్రసంగం గాంధీ జీవిత కాలంలోని దేశభక్తి గీతాలుకూడా ప్రసారమయ్యాయి. భారత రాయబారి గీతాలుకూడా ప్రసార మయ్యాయి భారతరాయబారి కార్యాలయం స్పెయిను భాషలో వెలువరించే పత్రిక జన్మసంచికఅనేకమందికి పంచిపెట్టారు. ఈ సంచికలో గాంధీజీ జీవితచరిత్ర, గాంధీజీ సూక్తులు, గాంధీజీపై శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీమతి రాజకుమారి అమృత్‌కౌర్ రచించిన వ్యాసాలు, గాంధీజీపై భారతప్రధాని రచనలోని కొన్ని భాగాలు వున్నాయి.

ఢాకాలో ఏర్పాటు చేసిన గాంధి జయంతి కార్యక్రమంలో గాంధీజీ జీవితం, బోధనలను గురించి పలువురు ప్రసంగించారు.

ఆహార ధాన్యాల ధరల పెరుగుదల

–ధరల నిర్ణయానికి న్యాయవిచారణ తగునని శ్రీ కె. సుదర్శన్

వరంగల్, అక్టోబరు 7

కె. సుదర్శనం ఎం-ఎల్-ఏ-(కాంగ్రెసు) ఐ-ఎన్-టి-యు-సి- హైదరాబాదుశాఖ కార్యదర్శిఆహారధాన్యాల ధరల పెరుగుదలవల్ల ప్రజలు చాలా ఇబ్బంది పాలవుతున్నారని పరిస్థితులను కాంగ్రెసు అధ్యక్షులు పి. రంగారెడ్డి అవగాహన చేసుకొన్నందుకు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ ధరల పెరుగుదలవల్ల అటుపైతులు గాని ఇటు వినిమయదారులుగానిలాభపడటం లేదని మధ్యదళారులు మాత్రమే లాభపడుతున్నారని ధరల విషయమై ప్రభుత్వం న్యాయవిచారణను జరిపించి వానిని నిర్ణయించడం జాగుం డగలదని అభిప్రాయపడినారు.

అందంగా అచ్చువేసి నందుకు బహుమతులు

దరఖాస్తులకు గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, అక్టో 7

పుస్తకాలను, ఇతర ప్రచురణలను అందంగా అచ్చువేసినందుకు ప్రభుత్వం యిచ్చే బహుమతుల పోటికి దరఖాస్తులు పంపేగడువును 1958 అక్టోబరు 15 వ తేదీవరకు పెంచినట్లు వివరిస్తూ భారత ప్రభుత్వ రేడియో, సమాచార మంత్రిత్వ శాఖకు చెందిన అడ్వర్టైజింగ్, దృశ్య ప్రచార డైరెక్టరు కార్యాలయంవారు ప్రకటించారు. ఈ సందర్భంలో వాణిజ్య సంస్థలు,ముద్రాపకులు, ప్రకటన కర్తలు, డిజైనర్లు పంపే దరఖాస్తులు ఆ కార్యాలయంలో ప్రదర్శన శాఖోద్యోగికి ఆనాటికి చేరవలసిఉంది.

దక్షిణ జోనల్ కౌన్సిల్

అక్టోబర్ 27 న త్రివేంద్రంలో సమావేశం

త్రివేంద్రం, అక్టో 7

దక్షిణ జోనల్ కౌన్సిల్ అక్టోబర్ 27 వతేదీన త్రివేంద్రంలో సమావేశం కావచ్చునని తెలుస్తున్నది కేంద్ర హోంమంత్రి శ్రీ పంత్ అధ్యక్షత వహిస్తారు.

నేడు, రేపు.
2-30 గం॥ మ్యాటినీలు
త్యాగయ్య
(కొత్త కాపీ) (తెలుగు)
తా॥ నాగయ్య, జయమ్మ
ప్రభాత్ హైద్రాబాద్
Bahar.

విళంబి సం॥ భాద్రపద బ॥ దశమి
సా 5-15 పుష్యమి ఉ 9-00
రా వ. 9-16 మొ: 10-49 వరకు
(శాలివాహన శకము: 16-7-1880)
1958 అక్టోబర్ 8 బుధవారము

చీకటి - వెలుగు

"చీకటిని పారద్రోలి వెలుగును విస్తరిల్ల చేయడమే సర్వోదయ సమాజ లక్ష్యం. భావ వాహినులన్నీ సర్వోదయ సాగరంలో కలసిపోక తప్పదు గదా! కనుక భారతీయులు సర్వోదయాన్ని విస్తృతం చేసుకోవాలి."

— వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 అక్టోబర్ 8

బుధవారము

అంతర్జాతీయ ద్రవ్యనిధి సమావేశాలు

అంతర్జాతీయ ద్రవ్యనిధి సమావేశాలు యీవారము భారత రాజధానీ నగరములో జరుగుచున్నవి. ఆసియాఖండములో యీ సమావేశాలు జరుగుట ఇదియే ప్రథమ పర్యాయము. ఇప్పటికి పదునాలుగు సంవత్సరాల క్రింద యీ సంస్థ స్థాపితమైనది. ఈ సంస్థ స్థాపనయే అంతర్జాతీయ బ్యాంకు స్థాపనకు గూడ కారణభూతమైనదను సత్యము గమనించదగిన విషయము ఈ సమావేశాలలో అరువదిరెండునిమిది రాజ్యాల ప్రతినిధులు, ఆర్థిక మంత్రులు, రిజర్వు బ్యాంకు గవర్నర్లు మరియు ఆర్థిక సమస్యలలో ప్రవీణులు పాల్గొనుచున్నారని చెప్పినచో, యీ సమావేశము యొక్క ప్రాధాన్యత స్పష్టము కాగలదు.

సమావేశానికి భారత ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ప్రారంభోపన్యాసము గావించియున్నారు. ఈ ప్రారంభోపన్యాసమున వారు తెలిపిన సంగతులను అంతర్జాతీయ ద్రవ్యనిధి సమావేశాలలో బాగుగా ఆలోచించి, సముచిత నిర్ణయాలు చేయుట జరుగగలదని భావించుచున్నాము. ఈనాడు ప్రపంచ సమస్యలను పరిశీలించినప్పుడు విభేదాలకు కారణభూతమైన సమస్యలలో ఆర్థిక సమస్యలు ముఖ్యాతిముఖ్యమైనవని వెల్లడి కాగలదు. ఆసియా, ఆఫ్రికా దేశాలు చాల వెనుకపడియున్నవి. కొన్ని శతాబ్దాలనుండి వలసరాజ్యాలుగా నుండి, యీ దేశాలు సర్వవిధాల వెనుకబడిపోయినవి. ఆర్థికముగా యీ దేశాల పరిస్థితి యేమాత్రమును బాగుగా లేదు. ఈ పరిస్థితిని అభివృద్ధి చేసి, యీ విభేదాలను తొలగించుట ప్రపంచ సౌభాగ్యమునకు, విశ్వశాంతికి మిక్కిలి అవసరము. ఈ ఆవశ్యకతను శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ తమ ప్రారంభోపన్యాసములో ఉద్ఘాటించియున్నారు. ఈ ఉద్ఘాటనను దృష్టిలోనుంచుకొని, యీసమావేశాలలో ఆర్థికముగా వెనుకబడిన ఆసియా, ఆఫ్రికా దేశాల అభివృద్ధికిఅగిన సౌకర్యాలు సమకూర్చుట జరుగగలదని ఆశించుచున్నాము.

జంట నగరాలలో నీటి ఇబ్బంది

హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలలో గడచిన రెండు సంవత్సరాలయందు జనాభా బాగుగా పెరిగిన సంగతి అందరికి తెలిసియే యున్నది. ఈ జనాభా పెరుగుదలను దృష్టిలో నుంచుకొని నగర సౌకర్యాలను లభింపజేయవలసియుండును. కాని యీ విషయమై తగిన శ్రద్ధ వహించబడుచున్నట్లు కానరాదు. ఇది మిక్కిలి శోచనీయము.

ఈ వారము ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు సికింద్రాబాదు నగరములో పదయాత్ర చేసిన సందర్భమున ప్రజలకు మంచినీరు సరఫరా యగుటలేదనియు, చాల చోటులలో పైపులనుండి సన్నటి ధార మాత్రమే పడుచున్నదనియు, కావున యీ విషయమై ప్రభుత్వము తత్క్షణమే సరియైన యేర్పాటు చేయవలెననియు తెలిపియున్నారు. చాలమంది స్త్రీలు నిలబడి తమ బిందెలు యెప్పుడు నిండునోయని గంటలకొద్ది వేచియుండు దృశ్యాలు తమకు కనుపించినవని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు వెల్లడి చేసినారు. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు తెలిపిన సంగతులు హైదరాబాదు సికింద్రాబాదు నగరాలకు రెండింటికిని వర్తించుచున్నవి. హైదరాబాదులోగూడ నీటి యిబ్బంది చాల యెక్కువగా నున్నది. గడచిన కొన్ని నెలలలో పరిస్థితి చాల చెడిపోయినది వాటర్ వర్క్సుశాఖ యొక్క సమర్థతకు నగరాలలోని నీటి సరఫరా విధానము యేమాత్రమును గౌరవము కలిగించుటలేదు. ఒక్కొక్క రోజు ప్రొద్దంతయును పైపులలో నీరు లభించని నిదర్శనాలు మా దృష్టికి ఎన్నియో వచ్చినవి. అంతకు పూర్వము ఇరువదినాలుగు గంటలు పుష్కలముగా నీరు లభించునట్టి కింగ్ కోఠి, నారాయణగూడ మొదలైన ప్రాంతాల పరిస్థితియే యిట్లున్నపుడు ఇతర ప్రాంతాల పరిస్థితినిగూర్చి ఊహించుకొన వచ్చును. మొత్తముమీద యీ విషయమై ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి చెలరేగియున్నది. నీరు అన్నిటికన్న ముఖ్యమైన అవసరము. అటువంటి నీరు సరిగా లభించకపోవుట అత్యంత దుస్సహమైన సంగతి. కావున యీ విషయమై వాటర్ వర్క్సుశాఖ మంత్రిగారు మరియు ఆ శాఖ ఉద్యోగులు తత్క్షణమే తగిన శ్రద్ధ తీసికోవాలి. ప్రజలకు కొన్ని నెలలనుండి కలుగుచున్న ఇబ్బందులను తొలగించుటకు వెంటనే యేర్పాటులు చేయగలరని ఆశించుచున్నాము.

తజిక్‌స్తాన్‌లో పుష్కలంగా పత్తిపంట

మాస్కో, అక్టోబరు 7

ఈ ఏడాది తజిక్‌స్తాన్‌లో పత్తి పంట అత్యధికంగా పండింది. యీ రిపబ్లికు పత్తి వ్యవసాయ దారులు ప్రభుత్వానికి 6 లక్షల టన్నుల పత్తిని అమ్మగలమని నమ్మకంగా వున్నారు.

రాబోవు ఏడేళ్ళలో, అంటే 1965 వాటికి, తజిక్‌స్తాన్‌లో పత్తిపంట సాలుకు560,000 టన్నులకు పెరుగుతుంది.

వాటాదార్ల శ్రేయస్సుకోసమే కంపెనీలా కట్టుబాట్లు

ఇండియన్ ఛేంబర్ ఆఫ్ కామర్స్ సభలో శ్రీ తెన్నేటి విశ్వనాధం వివరణ

(స్వ-వి)

గుంటూరు, అక్టో 7

"కంపెనీలలో అనేక కట్టుబాట్లు నిబంధనలు ఉన్నవనీ అని రోజురోజుకు పెరుగుతున్నవనీ దేశంలో అంతా అంటునే ఉన్నారు. కాని అవి పెరగక తప్పటంలేదు. ఎందువల్లఅంటే రేపో రాజ్య నిర్మాణానికి పూనుకొన్న మన ప్రభుత్వం, అత్యధిక సంఖ్యాకులైన షేరుహోల్డర్ల శ్రేయస్సు దృష్ట్యా పని చేయవలసి వస్తున్నది. వాటిని తనధర్మ కర్తృత్వం క్రిందికి తీసికోవలసి వస్తున్నది. అదిఅలా ఉండగా, మేంపాడవుతాం అని ఎవరైనాఅంటే ప్రజాస్వామ్య రాజ్యంగానికి కట్టుబడ్డ మన ప్రభుత్వం దాన్ని సాగనీయదు.

అంతేగాక, ఈ కంపెనీలలో అనేకం దేశానికి ఉపయోగపడే వాడకపు వస్తువుల ఉత్పత్తిలో నిమగ్నమయి ఉన్నవి. ఉత్పత్తి దెబ్బతింటే ప్రజానీకం దెబ్బతింటుంది. కనుక ఇలాంటి సందర్భంలో కంపెనీలు సరిగ్గా, సవ్యంగా పనిచేసేటట్లు చూడవలసినబాధ్యత ప్రభుత్వానికి ఎంతైనా ఉన్నది అందుకే ప్రభుత్వం తగినన్ని కట్టుబాట్లు నిబంధనలు కంపెనీలాలో పెట్టింది' అంతేగాని వ్యవహారం నడవటం అనేదానికి అడ్డురావటం అనేతలంపు ప్రభుత్వానికి ఎన్నడూలేదు. ఏవైనా ఈ కట్టుబాట్లవలన, ఈ నిబంధనలవల్ల వ్యాపారానికి ఇబ్బందులువస్తే వాని విషయం పరిశీలించటానికిగాని అవసరమైతే మార్పులు చేయటానికిగాని ప్రభుత్వం ఇష్టపడుతుంది" అని ఇండియన్ ఛేంబర్ ఆఫ్ కామర్సు భవనంలో ఛేంబర్ సభ్యులు ఇటీవల ఇచ్చిన వినతి పత్రానికి సమాధానం చెబుతూ కంపెనీలా అడ్వయిజరీ కమిషన్ అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాధం అన్నారు.

ఇండియన్ ఛేంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ కార్యదర్శి శ్రీ పి. మృత్యుంజయరావు స్వాగత వచనాలుపలికారు. శ్రీ వి. గుర్నాధం సభకు అధ్యక్షత వహించారు.

1953–57లో కంపెనీ లాకు సంబంధించిన పరిపాలనా నివేదికను బట్టి చూస్తే ఆ సంవత్సరం 1000 మాత్రం కొత్త కంపెనీలు రిజిస్టరు కాబడినవనీ, కాని అంతకుముందు సంవత్సరం 1448 రిజిస్టరు కాబడినవనీ, అధిక పన్నుల విధింపువలన, తత్ఫలితంగా స్టాక్ మార్కెటులో ఏర్పడిన మాంద్యం వలన ఈ పరిస్థితి ఏర్పడినప్పటికి, కొన్ని కట్టుబాట్లు నిబంధనలు సడలింపబడితే ఇంకా అధికంగా కంపెనీలు రిజిస్టరు కావటానికి అవకాశంగల్గేదనీ వినతి పత్రంలో పేర్కొనబడినది.

వినతి పత్రానికి సమాధానంఇస్తూ, శ్రీ తెన్నేటి విశ్వనాధం, కంపెనీలా అమలునకు వచ్చిన అనంతరంఅదిఎలా పని చేస్తున్నది అవగతం చేసికొనేసంకల్పంతో తాము వచ్చామనీ, కంపెనీలాలో అనేక కట్టుబాట్లు నిబంధనలు ఉన్నమాట వాస్తవమే అనీ, కాని సవ్యంగా, సక్రమంగా నడిచే కంపెనీలను ఇవి ఏమీ చేయవనీ అన్నారు. అంతేగాక కంపెనీలా అమలునకువచ్చినప్పటినుంచి ఎన్ని కట్టుబాట్లు, ఎన్ని నిబంధనలుఉన్నా కొత్త కంపెనీలు రిజిస్టరు అవుతూనే ఉన్నవనీగూడా ఆయన అన్నారు.

మేనేజింగ్ ఏజంట్సు, తత్సంబంధమైన వర్తకానికిగూర్చి ప్రసంగిస్తూయుద్ధానికి పూర్వంవరకు ఈ విధానం బాగానే నడిచిందనీ, కాని ఆ తరువాత అది మన జమీందారీ పద్ధతిగా తయారయిన కారణాన దాన్ని గురించి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించవలసిన పరిస్థితి ఏర్పడటం జరిగిందని శ్రీ విశ్వనాధం అన్నారు.

ఆయా కంపెనీలవారు చార్టర్డు అకౌంటెంట్లను, లాయర్లను ఏర్పాటు చేసికొంటే వాటికి ఆయా సందర్భాలలో వారి ఇద్దరి సహకారం ఉంటుందనీ, వారి సహకారాలతో ఒకవైపు కంపెనీలు నిర్విఘ్నంగా నడిచిపోతుంటే, విధానానికి సంబంధించిన వివిధ విషయాలమీద పేరొకవైపు ఆయా కంపెనీల అధిపతులునిర్మాణాత్మకంగా చర్చించుకొని వాటిని సావకాశంగా అమలు జరపటానికి అవకాశాలు ఏర్పడుతవనీ ఆయన అన్నారు

అనంతరం శ్రీ ఎ. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ,కంపెనీలలో చేయబడినపేర్లు అనేక దఫాలుగా గాక ఒక్కసారే ఇవ్వబడునట్లుగా ఉండాలనీ అన్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాధం ఈ విషయం పరిశీలింపదగ్గదే అనీ, దాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తామని అన్నారు.

శ్రీ జి. పుల్లారావు వందన సమర్పణతో సభ ముగిసింది.

గాంధీజయంతి వారోత్సవాలు

గాంధీ జయంతి వారోత్సవాలు ఈ సంవత్సరం సరికొత్త రకంగా ఆరంభమయినవి. అక్టోబర్ 2వ తేదీ ఉదయం పట్టణ కాంగ్రెసు కార్యాలయంవద్ద పతాకవందనం జరిగింది.

శ్రీయుతులు కొత్త వెంకటేశ్వర్లు (పట్టణకాంగ్రెసు అధ్యక్షులు) మాదాసు నాగయ్య, సాంబరెడ్డి (అరండలపేట కొరిటిపాడు మండల కాంగ్రెసు అధ్యక్ష, కార్యదర్శులు) వేమూరి గుర్నాధం, త్రిపురమల్లు వెంకట రమణయ్య ఇంకను పలువురు మండల కాంగ్రెసు అధ్యక్షులు, అనేకమంది కాంగ్రెసు కార్యకర్తలు పట్టణ కాంగ్రెసు కార్యాలయంనుంచి పదయాత్ర బయలుదేరారు. ఆనాటినుంచి నేటివరకు ప్రతిరోజూ ఆయా మండలాల్లో కాంగ్రెసు కార్యకర్తలు పదయాత్ర ప్రారంభించి, కాంగ్రెసుసభ్యులను చేర్పించటం కాంగ్రెసు సాహిత్యాన్ని అమ్మటం ఖద్దరు అమ్మటం మొదలైన పనులు చేస్తున్నారు.

అంబర్ చరఖా శిక్షణ కేంద్రం

స్వామి రామానందతీర్థ సందర్శన

హైదరాబాద్, అక్టో 7

ఖాదీ సమితి అధ్యక్షుడు స్వామి రామానందతీర్థ, ఎం. పి. అక్టోబర్ 4 వ తేదీన మైసూరులో అంబర్ చరఖా శిక్షణ కేంద్రాన్ని సందర్శించి సుమారు 50 మందివరకూ ఉన్న శిక్షణ పొందుతున్న మహిళల్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఐ. సి. ఎస్. డబ్ల్యూ మైసూరు శాఖ కన్వీనర్ బుజాకర్ బిన్ మక్దాద్ స్వామిజీని ఆహ్వానిస్తూ అంబర్ చరఖా కేంద్రం పనిచేస్తున్న రీతిని వివరించారు.

స్వామిజీ ఈ కేంద్రంలో జరిగిన కృషిని ప్రశంసిస్తూ, యీ ప్రాంతంలో "సర్వోదయ పాత్ర"ను ప్రారంభించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రం

సుప్రీంకోర్టు, ఎలక్షన్ కమిషన్, అధికారాన్ని విస్తరింపచేయాలని అభ్యర్థన

శ్రీనగర్, అక్టోబర్ 7

డెమాక్రాటిక్ నేషనల్ కాన్ఫరెన్స్ రాష్ట్రీయ కమిటీ నిన్న ఇక్కడ సమావేశమైనప్పుడు ఎలక్షన్ కమిషన్ మరియు సుప్రీంకోర్టు అధికార పరిధి క్రిందికి జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రాన్ని గూడా తీసుకొనిరావాలని కోరినది.

ఇంకా ఈ కమిటీ ఇండియా కాశ్మీర్‌ల మధ్యగల పర్మిట్ సిస్టమును పునర్ వ్యవస్థీకరించాలని గూడా కోరినది.

నిజామాబాద్‌లో బీడీ కార్మికుల సత్యాగ్రహం

నిజామాబాద్, అక్టో 7

ఇక్కడ సాగుతున్న బీడీ కార్మికుల సత్యాగ్రహం సందర్భంగా శివాజీ బీడీ ఫ్యాక్టరీముందు అయిదుగురు బీడీ కార్మికులు అరెస్టు చేయబడినారు.

ఇక్కడ బీడీ కార్మికుల సత్యాగ్రహం అక్టోబర్ 2 వ తేదీనుండి జరుగుచున్నది. నిన్న బీడీ కార్మికుల పెద్ద ఊరేగింపు తీయబడినది. తర్వాత జరిగిన సభలో బీడీ మజ్దూర్ సంఘ నాయకులు ప్రసంగించారు. ప్రభుత్వం బీడీ కార్మికుల వివాదంలో జోక్యం కల్గించుకొని న్యాయాన్ని చేకూర్చనంత వరకు ఈ ఉద్యమం సాగుతూనే ఉండగలదని వారన్నారు.

ఘనపదార్థ రూపంలో పెట్రోలు

మాస్కో, అక్టోబరు 7

సోవియటు శాస్త్రవిజ్ఞాన పరిషత్తుకు చెందిన ఖనిజ ఇంధన పరిశోధనా సంస్థలో పనిచేస్తున్న ప్రొఫెసర్ బోరిస్ లాసెవ్ పెట్రోలును ఘనపదార్థంగా చేసేపద్ధతిని కనుగొన్నారు. పెట్రోలు తెల్లటి ఇటుకలవలె వుంటుంది. వంట చెరుకులాగ దీనిని సులువుగా నిలవ చేయవచ్చును, రవాణా చేయవచ్చును. ఇది 100డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతకు తట్టుకోగలదు.కర్రనానితే మరిశాలదు. కాని దీనిని నీటిలో వుంచితే యిబ్బందిలేదు. దీనిని అవసరమొచ్చినప్పుడు ద్రవంగామార్చవచ్చును.

ముందు మీడియం ప్రాజక్టుగా పోచంపాడు ప్రాజక్టుస్వీకారం

తరువాత దాన్ని మేజర్ ప్రాజక్టుగా మార్చే విషయమై ప్రభుత్వ పరిశీలన

ఆదిలాబాద్ జిల్లాలో జరిపిన పదయాత్రలో శ్రీ జె.వి.వెల్లడి

ఆదిలాబాద్, అక్టో 7

విద్యుచ్ఛక్తి, నీటి పారుదల శాఖా మంత్రి శ్రీ జె. వి. నర్సింగరావు అక్టోబర్ 2 నుండి ఆదిలాబాద్ జిల్లాలో పదయాత్ర జరిపారు ఆయన వెంట జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు, యితర కాంగ్రెసు కార్యకర్తలు ఉన్నారు.

ప్రతి గ్రామంలో శ్రీ జె. వి. స్థానిక ప్రజల అవసరాలను, యిబ్బందులను విని వాటి నివారణకు తగు చర్య తీసుకొంటానని వాగ్దానం చేశారు.

పోచంపాడు ప్రాజక్టువలన తమ గ్రామం మునిగిపోతుందని సంగ్వి గ్రామంలోని ప్రజలు చెప్పారు. తమకు వేరే చోట్ల స్థలాల్ని కేటాయించాలని వారు కోరారు. పోచంపాడు ప్రాజక్టు యింకా పరిశీలనా దశలోనే ఉన్నదని మంత్రి చెప్పారు. దానిని మూడో పంచవర్ష ప్రణాళికలోనైనా చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని ఒత్తిడిచేస్తున్నది. అది తెలంగాణాలోని ఏడు జిల్లాలలో 23 లక్షల ఎకరాల భూమిని సాగులోకి తీసుకొని వస్తుందని మంత్రి అన్నారు. ఇది రాష్ట్రీ ఆర్థిక వ్యవస్థను తగు విధంగా బాగు చేయగలదు.

ఈ ప్రాజక్టును మీడియం ప్రాజక్టుగా 20 లక్షల ఖర్చుతో తొలిదశలో చేపట్టి తరువాత మేజర్ ప్రాజక్టుగా మార్చే అవకాశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మంత్రి అన్నారు.

మంత్రి "ఎదయాత్ర" ముగిసిన తరువాత జిల్లా అధికారులతో సమావేశమై ప్రజలు తనదృష్టికి తెచ్చిన వారి యిబ్బందుల్ని గురించి చర్చలు జరిపారు. వాటిని సానుభూతితో పరిశీలించి వెంటనే నివారించాలని ఆయన జిల్లా అధికారుల్ని కోరారు.

(యు-పి-ఐ-)

మహిళామండలి స్థాపన

కాళ్ళనింగవరము, అక్టో 7

"గాంధీ జయంతినాడు ఈ గ్రామ మహిళలు కలసి మహిళామండలి స్థాపించుకున్నారు. నాడు ఏకగ్రీవముగా ఈ క్రింది కార్యనిర్వాహక వర్గము ఎన్నుకోబడినది:

అధ్యక్షురాలు: గాంజిమాడికృష్ణమ్మ, ఉపాధ్యక్షురాలు: యం. నారాయణమ్మ, కార్యదర్శిని: ఏ. లక్ష్మమ్మ, ఉ. కార్యదర్శిని: ఏ. సుశీల, కోశాధిపత్ని: డి. ధనలక్ష్మి.

రైల్వే సిబ్బంది వ్యవహారాల సంస్థలు

పటిష్ఠం చేయడానికి రైల్వే బోర్డు ఆదేశాలు

న్యూఢిల్లీ, అక్టో 7

రైల్వే సిబ్బంది సంక్షేమకృషి పట్ల హెచ్చు శ్రద్ధ అవసరమనీ, సిబ్బంది వ్యవహారాలశాఖ పని బాగా పెరగడమేగాక క్లిష్టతరమైనందునా, ప్రతి రైల్వేలోనూ ప్రస్తుతంవున్న డిప్యూటీ జనరలు మేనేజరు– సిబ్బంది వ్యవహారాల పదవీ పేరును చీఫ్ పెర్సనల్ ఆఫీసరు అని మార్చడానికి రైల్వే బోర్డు నిర్ణయించింది. ఈసిబ్బంది వ్యవహారాల ఉప ప్రధానాధికారుల్ని నియమించి రైల్వే సిబ్బంది వ్యవహారాల సంస్థలను పటిష్ఠం చేయాలని కూడ రైల్వే బోర్డు నిర్ణయించింది.

వివిధ రైల్వేలలోని యీ కొత్త ఉద్యోగులకు పాలక సంబంధమైన మామూలు పనిని తీసివేసి, సిబ్బంది సంక్షేమానికి సంబంధించిన ముఖ్యమైన విధి బాధ్యతలు నిర్వహించడానికి, రైల్వేకార్మిక సంఘాలతో సన్నిహిత సంబంధాలు కలిగివుండడానికి ఎక్కువపీలు కల్పించే లక్ష్యంతో యీ మార్పులు చేశారు.

చీఫ్ పెర్సనల్ ఆఫీసరు, లేక డిప్యూటీ చీఫ్ పెర్సనల్ ఆఫీసరు స్థానికఅజ్మాయిషీలలో ప్రముఖపాత్రలను నిర్వహించి తద్వారా రైల్వే డివిజనులలోను, జిల్లాలలోను యింకా తక్కువ స్థాయిలలోను యిటుసిబ్బంది సంక్షేమం అటు పాలక వ్యవహారాల నిర్వహణలపట్ల ఎక్కువ శ్రద్ధ వహించేట్లు చూడాలని రైల్వేబోర్డు ఆదేశించినది.

సిబ్బంది వ్యవహారాల వ్యవస్థను పటిష్ఠంచేసే చర్యలో భాగంగా వివిధ రైల్వే మండలాలలోను ఏడుగురు సీనియరు ఉద్యోగులను సిబ్బంది వ్యవహారాల ఉపప్రధానాధికారులుగా రైల్వే బోర్డు నియమించింది.

దక్షిణ రైల్వేలో ప్రస్తుతండిప్యూటీ చీఫ్ ఇంజనీరుగావున్న శ్రీ వి.గోపాలస్వామి వాయుడు అలా రైల్వేకు యిలాటి అధికారుగా నియమితులైనారు. ఈతన్య రైల్వేకు శ్రీ పి. కె. గంగూలీ, కేంద్ర రైల్వేకు శ్రీ ఎ. ఆర్. సుందరరాజన్‌లను యిలాంటి పదవులకు నియమించారు.

ప్రపంచ శాంతికి నాల్గు ముఖ్యాంశాలు

అన్నిదేశాలకూ సభ్యత్వంఇచ్చి అంతరిక్షాన్ని తన కంట్రోలులో ఉంచుకొని ఐక్యరాజ్య సమితి శక్తిమంతంగాపనిచేయాలని శ్రీ జి.ఎల్. మెహతా

బొంబాయి, అక్టోబర్ 7

ప్రపంచమంతటా ఆచరించవలసిన న్యాయ శాస్త్రం, క్రొత్తగా స్వాతంత్ర్యం పొంది వృద్ధిలోకి వస్తున్న దేశాల ఆర్థిక సాంఘికాభివృద్ధి, స్వేచ్ఛగా ప్రయాణాలు చేసుకొని సమాచారాలు తెల్పుకోడానికి వీలైన బహిరంగ వాతావరణం, శక్తిమంతమైన ఐక్యరాజ్య సమితి యీ నాలుగూ ప్రపంచ శాంతి ఏర్పడడానికి ముఖ్యావశ్యకమైనవి" అని అమెరికాలోని మాజీ భారత రాయబారి శ్రీ జి. ఎల్. మెహతా అన్నారు

ఆయన "ప్రపంచ వ్యవహారాల ఇండియన్ కౌన్సిల్" శాఖకు బొంబాయి బ్రాంచి సమావేశంలో "అంతర్జాతీయ శాంతి" గురించి ఉపన్యసిస్తూ "అగ్రరాజ్య వర్గాలు రెండింటిలో ఒకటినిచూస్తే ఒకటికి అనుమానం, అపనమ్మకం భయం ఉండడం, వాటి రెండింటిమధ్య పెద్దఅగాధం ఏర్పడడం ఇవన్నీకలిసి ప్రపంచ శాంతికి అవరోధంగా ఉన్న ముఖ్య కారణాలుగా పరిణమించాయనీ మానవులు ఒకరి నొకరు విధ్వంసం చేసుకోరన్న విశ్వాసం కలగడం చాలా అవసరమనీ పేర్కొన్నారు.

"అంతర్జాతీయ న్యాయ చట్టాన్ని వృద్ధిపరచాలంటే, అంతకంతకు ఎక్కువగా అంతర్జాతీయ వివాదాలను అంతర్జాతీయ న్యాయ స్థానానికి పంపించాలనీ తమ జాతీయ సర్వ సత్తాకతకు కొన్ని అవరోధాలు కలుగుతాయని అనేక దేశాలు భయపడుతున్నందున యీవాదు ఆ పద్ధతి అనుసరించబడడం లేదనీ శ్రీ జి ఎల్. మెహతా భావించారు,

"వానాదేశ సహాయ సంఘం ఏర్పాటుకావడం చాల ముఖ్యమనీ ఇందువల్ల రెండు కూటములూ పరస్పరం సహాయంచేయడానికి ముందుకు రావడంలోగల పోటీ వెనుక ఉండే చిక్కులు తొలగిపోగలవనీ ఆయన అభిప్రాయం వెల్లడించారు.

ఆటంబాంబుల పాటవ పరీక్షలను కనిపెట్టటం గురించి జనీవాలో ఉభయ పక్షాల శాస్త్రవేత్తలు జరిపిన సంభాషణలు ఫలవంతం కావడం గురించి మెహతా పేర్కొని, ఆకస్మిక దాడుల విషయంలోను, ఆయుధాల తగ్గింపును తడిఖీ చెయ్యడం విషయంలోను కూడా ఇటువంటి సంభాషణలు జరగాలని ఆయన కోరారు.

"ఐక్యరాజ్య సమితిలో ఎన్నిలోపాలున్నా, అది ఎంత బలహీనంగా ఉన్నా, ఈ పరమాణు యుగంలో మానవజాతికి అదే శరణ్యమనీ దానిలో ప్రతి దేశానికి సత్యత్వం ఇవ్వాలనీ సభ్యులందరూ దానిని విశ్వాసంతో బలపరచాలనీ కొన్ని దేశాలు ఐక్యరాజ్య సమితి నిర్ణయాలను ధిక్కరించడం శోచనీయమనీ కూడా శ్రీ మెహతా ప్రస్తావించారు.

శాంతిని కాపాడడానికి చటుక్కున బయలుదేరి వెళ్ళగల ఏదో ఒక రీతిగా ఐక్యరాజ్య సమితి శాంతి సైన్యం ఏర్పడడం అవసరమనీ అయితే పేచీ ఏర్పడిన దేశం ఆహ్వానించినప్పుడు మాత్రమే ఐక్యరాజ్య సమితి పరిశీలక బృందంవెళ్ళి, సమితి ఆ దేశానుపారం పనిచేయాలనీ ఆయన సూచించారు.

అంటార్కిటికా, అంతరిక్షం మొదలైన రంగాలు కూడా ఐక్యరాజ్య సమితి కంట్రోలులో ఉండాలని శ్రీ మెహతా సూచించారు. సర్వసత్తాకతను ఏర్పరచుకోకుండా ఐక్యరాజ్య సమితి చెయ్యాలి".

ఈ సభకు సర్ రుస్తుం పి. మసాని అధ్యక్షత వహించారు.

నాగార్జున కొండ త్రవ్వకాలు

హైదరాబాద్, అక్టోబర్ 7

నాగార్జున కొండ ప్రాంతంలో పురావస్తు అవశేషాల త్రవ్వకంపనులు నిర్ణీత కార్యక్రమాన్ని అనుసరించి 1959 ఆఖరువరకు పూర్తి అవుతాయి. ప్రాజెక్టు రిజర్వాయర్ నిర్మాణం పూర్తి అయ్యేలోగానే ఈ పని పూర్తి కావలసి ఉన్నది.

'నిల్వ ఉన్న సంపద'

స్వాధీన పర్చుకొని పంచవర్ష ప్రణాళికలో వెచ్చించాలని జనసంఘ కార్యదర్శి అభ్యర్థన

హైదరాబాద్, అక్టో 7

భారతీయ జనసంఘ ప్రధాన కార్యదర్శి పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ నేడిక్కడ విలేఖరులగోష్ఠిలో ముచ్చటిస్తూ మాజీ పాలకులు తదితరులవద్ద "పడి ఉన్న సంపదను" స్వాధీన పర్చుకొని పంచవర్ష ప్రణాళికలో పెట్టుబడిపెట్టాలని సూచించార

రేడియో

హైద్రాబాద్ - ఎ

గురువారం, అక్టోబర్ 9

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ (భ), 6-35 కార్యక్రమ వివరణ (తెలుగు, ఉర్దూ), 6-40 భక్తిరంజని (విజయవాడనుండి రిలే), 7-00 హైదరాబాద్ బి-వలె, 7-45 కర్ణాటక సంగీత శిక్షణ 8-00 హైదరాబాద్ బి వలె 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ (సీనియర్లకు) 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 రాగధార (భ) 1-00 మహిళామండలి కార్యక్రమం (ఉర్దూ) 1-30 ఫుజల్ 1-50 హైద్రాబాద్ బి వలె, 2-00 శాస్త్రీయసంగీత్ 2-10 ఉ-వా, 2-20 సుగమ్ సంగీత్ (భ), 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 హైద్రాబాద్ బి వలె, 6-15 మరాటీ శ్రోతలకు 7-00 హైదరాబాద్ బి వలె, 7-15 ఝుల్కియాం (ఉర్దూ) 7-30 హైదరాబాద్ బి వలె 8-30 రేడియో న్యూస్ రీల్ 8.40 విరామ సంగీతము 8-45 సుశీలా వ్యాపారి: గీత్, భజన్ 9-00 హైదరాబాద్ బి వలె, 9-15 ఉ-వా 9-30 టి. జి. పద్మనాభన్ 10-00 హిందూస్థానీ సంగీతము (ఎ-భ) 10-30 వాతావరణ సూచనప్రసార సమాప్తి.

హైదరాబాదు- బి.

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు- ఎ వలె, 7-00 తె-వా, 7-15 కర్ణాటక సంగీతము (విజయవాడనుండి రిలే) 7-45 హైదరాబాద్ ఎ వలె, 8-00 ఆం-వా, 8-15 హైద్రాబాదు ఎ వలె, 8-30 హైద్రాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

30.88 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 నిలయ విద్వాంసుడు: గాత్రం 1-30 హైదరాబాద్ ఎ వలె, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ ఎ వలె, 2-10 నిలయ విద్వాంసుడు: వయొలిన్ 2-20 మద్రాస్ ఎ వలె 2-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాదు- ఎ వలె 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 చర్చా వేదిక: భూమి గరిష్ఠ పరిమితి నిర్ణయము వ్యవసాయోత్పత్తి అభివృద్ధిదోహదము చర్చ 7-45 రాగం, తానం, పల్లవి 8-30 హైద్రాబాద్ ఎ వలె 9-00 ఆం-వా, 9-15 లలిత్ సంగీత్ [భ], 9-30 హైద్రాబాద్ ఎ వలె 10-00 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార తరంగిణి 6-40 భక్తిరంజని: రజని, బృందం: ఎమ్. బాలమురళి, 7-00 తె-వా, 7-15 షేక్ జాన్ సాహెబ్: నాదస్వరం 7-45 సంగీత శిక్షణ 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 మహిళా మండలి (రుద్రాసునుండి రిలే) 1-30 ద్వారం వెంకటస్వామి నాయుడు: వయొలిన్ 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వేణువు: నిలయ విద్వాంసుడు 2-20 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము విశేషాలేమిటి? వ్యవసాయ గోష్ఠి కోళ్ళ వ్యాధులు వార్తా వాహిని రామయ్యదైరి ప్రకటనలు, ధరలు, వాతావరణ వివరాలు 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, లలిత సంగీతం: వి. బాలాత్రిపురసుందరి 7-30 'చర్చా నిబేదిక' (హైద్రాబాద్ నుండి రిలే) 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాసు నుండి రిలే) 8-30 (రేడియో న్యూస్ రీల్) 8-40 గానలహరి (భ), 9-00 ఆం-వా 9-15 లలిత సంగీతం: వి. బాలత్రిపురసుందరి 9-30 అఖిలభారత రూపక కార్యక్రమం గృహ నిర్మాణము 9-45 షేక్ జాన్ సాహెబ్: నాదస్వరం 10-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

VARMA PHARMACY PRIVATE Ltd.,
POONA - 2.

కజ్‌గజ్ అయింటుమెంటు

ఈ మందు గజ్జి, మరియు కొన్ని చర్మ వ్యాధులకు పనిబడును. ఇందు యుండునటువంటి మందులు చర్మవ్యాధులను దూరము చేసి ఎటువంటి హానికూడా చర్మమునకుకలుగనీయదు అన్ని పుండ్లకు ప్రతి చర్మవ్యాధికి చాలా పనిచేయును.

ప్రతిచోట అమ్మబడును.



భారీ బరువులను లాగేట్టు నిర్మింపబడింది

లేలెండ్ కామెట్
పెద్దపనికి పెద్దచేసిస్

ఇతర బండ్లు మూడు అంతకంటె ఎక్కువసార్లు లాగగలిగేంత బరువులను లేలెండ్ కామెట్ రెండు పర్యాయాలలో లాగుతుంది. అందుచే కాలంగాని, నూనె ఖర్చుగాని, నిర్వహణ ఖర్చుగాని, నిజంగా కలిసివస్తుంది. లేలెండ్ కామెట్ ట్రక్కులు, టిప్పర్స్, ట్రాక్టర్లు వేగంగా నడుస్తవి. దృఢంగా నిర్మింపబడ్డవి. చుంబకశక్తివంతమైనవి. అవి ఎంత నమ్మకంగా చేస్తవో, నూనెలో ఎంత కలిసివస్తుందో, ప్రపంచమంతటా మూడైదేశాలలో దైగా రుజువుచేయబడింది. లేలెండ్ కామెట్ వాస్తవంగా పెద్ద పనికి పెద్ద చేసిస్—7½ టన్నుల బరువు లాగేట్టు తయారుచేయబడిన చేసిస్ ఇది ఒక్కటే.

అశోక్ లేలెండ్ లిమిటెడ్., ఎన్నూరు, మద్రాసు.

మెయిన్ డీలర్లు: బొంబాయి స్టేట్, ఆంధ్రప్రదేశ్: [illegible] ప్రైవేట్ లిమిటెడ్., 108, బజార్ వాడ్, విజయవాడ-37. ● పశ్చిమ బెంగాల్, బిహార్ & [illegible] ప్రైవేట్ (ప్రైవేట్) లిమిటెడ్., 206, రోడుర్ నెం.కుంబర్ కోర్, కలకత్తా-17. ● [illegible] (మద్రాస్) ప్రైవేట్ లిమిటెడ్., 25, [illegible] బాగ్, అన్నా. ● పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, [illegible] & [illegible] ప్రైవేట్ లిమిటెడ్, కరోల్‌బాగ్, 1/2, జాంతేవాలా, న్యూఢిల్లీ. ● [illegible], మైసూరు, కేరళ: [illegible] & [illegible] ప్రైవేట్ లిమిటెడ్, [illegible] స్ట్రీట్, మంగళూరు: సుందరం మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్., బాంబేరోడ్, [illegible] ● [illegible] & [illegible]: [illegible] లిమిటెడ్, రెసిడెన్సీ రోడ్, శ్రీనగర్ (కాశ్మీర్). ● మధ్యప్రదేశ్: పి. ఎమ్.కె & కో., [illegible], నాగపూర్.

AL 331

ఇత్తడి-రాగి పారిశ్రామిక సహకార సంఘం

సికింద్రాబాదు, అక్టో 7

విశ్వకర్మ ఇత్తడి, రాగి పారిశ్రామిక సహకారసంఘ తృతీయ వార్షిక సమావేశం గతమంగళవారం సాయంత్రము 5-30 లకు జరిగినది. పరిశ్రమల శాఖ మంత్రివర్యులగు గౌ॥ శ్రీ అనగాని భగవంతరావుగారు మహాసభను ప్రారంభించిరి. ఈ మహాసభకు తెలుగుముద్రాలేఖనినిర్మాత తాడూరి లక్ష్మణాచార్యులు అధ్యక్షత వహించిరి.

ఉదయము గం॥ 7-30కి సహకార జండా ఆవిష్కరింపబడెను. తరువాత ప్రధాన కార్యదర్శి శ్రీ నారవరం భిక్షమయ్య 1957-58 నివేదిక బ్యాలన్స్‌షీటు మరియు నూతన సంవత్సర ప్రణాళికను సర్వసభ్య సమావేశ ఆమోదమునకు ప్రవేశపెట్టి సర్వుల సమ్మతితో ఆమోదింపజేసిరి.

సహకార సంఘ ఇనస్పెక్టర్ గారి పర్యవేక్షణలో నూతన కార్యవర్గం ఎన్నుకోబడెను. అధ్యక్షులు బొమ్మోజు బ్రహ్మయ్య, ఉపాధ్యక్షులు సంకోజు అనంతము, ప్రధాన కార్యదర్శి నారవరం భిక్షమయ్య, సహాయ కార్యదర్శి బొమ్మోజు రాములు, కోశాధికారి అయిలనారాయణ, కార్యవర్గ సభ్యులు:- పర్వతం బ్రహ్మయ్య, పర్వతం చంద్రయ్య, సంకోజు వీరబ్రహ్మం గారలు ఏకగ్రీవముగా ఎన్నుకోబడిరి. తరువాత కార్యదర్శి వందన సమర్పణతో సమావేశము ముగించబడెను.

బీహారు రాష్ట్ర అభివృద్ధి ఋణం

న్యూఢిల్లీ, అక్టో 7

250 లక్షల రూపాయలను సేకరించేందుకుగాను బీహారుప్రభుత్వంనూటికి 4 1/2 వడ్డీతో రాష్ట్ర అభివృద్ధి ఋణాన్ని ప్రకటించిందని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికార ప్రకటన చేసింది. ఈ అప్పుకు సొమ్ము కట్టదలచినవారు వంద రూపాయలకూ రు. 99.50లు చెల్లిస్తే సరిపోతుంది.

అలా యిచ్చిన అప్పును అంటే ప్రతి రు. 99.50లకూ వంద రూపాయల చొప్పున వడ్డీ 4 1/2 సహా తిరిగి 1970 అక్టోబరు 13వ తేదీన చెల్లిస్తారు.

ఈ ఋణ సేకరణ 1958 అక్టోబరు 13వ తేదీన ప్రారంభమై అక్టోబరు 16వ తేదీన లేదా నోటీసు లేకుండా అంతకుముందుగానే పూర్తి అవుతుంది. 1958 అక్టోబరు 13 నుంచి ఈ అప్పుపై వడ్డీ చెల్లిస్తారు. వడ్డీపై రాబడి పన్ను వసూలు చేయబడుతుంది. నగదురూపములోగానీ, చెక్కు రూపంలోగానీ ఈ ఋణానికి చందాలను చెల్లించవచ్చును.

అంతర్జాతీయ విద్యుత్ సాంకేతిక నిపుణుల సంఘం

న్యూఢిల్లీ, అక్టో 7

విద్యుత్ పరికరాలకు ప్రమాణాలను నిర్ణయించే అంతర్జాతీయ సంస్థ ఇంటర్నేషనల్ ఎలక్ట్రో టెక్నికల్ కమిషన్ వార్షిక సమావేశం న్యూఢిల్లీలో 1960 అక్టోబరు నెలలో జరుగగలదు. వచ్చే సమావేశాన్ని యీసారి భారతదేశంలో జరుపవలసిందని భారతదేశం పంపిన ఆహ్వానాన్ని కమిషను యిటీవల స్టాక్ హోంలో జరిగిన సమావేశంలో ఆమోదించింది. 1904 లో స్థాపించబడిన యీ అంతర్జాతీయ సంస్థ సమావేశం ఆసియాలో జరగడం యిదే మొదటిసారి ఇందులో దాదాపు 400 మంది విదేశ నిపుణులు పాల్గొనగలరు.

చౌటపల్లి గ్రామంలో ప్రసూతి గృహం

అక్టోబరు 11న ముఖ్యమంత్రి సతీమణిచే ప్రారంభోత్సవం

ఆర్మూరు, అక్టోబరు 7

ఆర్మూరు ప్రభుత్వోన్నత పాఠశాల నూతన భవనానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అక్టోబరు 11వ తేదీ శనివారం ఉదయం 9-30 గంటలకు ప్రారంభోత్సవం చేస్తారు.

ఆర్మూరు తాలూకా చౌటపల్లి గ్రామంలో పాకలునిర్మించిన ప్రసూతి గృహానికి ముఖ్యమంత్రి సతీమణి శ్రీమతి నీలం నాగరత్నమ్మ 11 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు ప్రారంభోత్సవం చేస్తారు.

ఉత్తరప్రదేశ్‌లో నదుల వరదలు

ఇండ్లురూలి ముగ్గురిమృతి

లక్నో, అక్టోబరు 7

అధిక వర్షాలవలన యిండ్లుకూలి లక్నో జిల్లాలో ముగ్గురు చనిపోయినట్లు అధికారికంగా తెలుస్తున్నది

ఉన్నావో, ఫరుకాబాద్, హర్దూయ్ జిల్లాలలోకూడ నదుల పొంగుకు అనేక ఎకరాల భూమి మునిగి పోవడం, చాల ఆస్తికి నష్టం సంభవించడం జరిగింది.

ఢిల్లీకి లార్డు సెల్కిర్కు ఆగమనం

న్యూఢిల్లీ, అక్టోబరు 7

బ్రిటిష్ నౌకాదళ శాఖాధిపతి సెల్కిర్క్ ప్రభువు భారతీయ వైమానికదళం శాలూకు విమానంలో కలకత్తానుంచి మొన్న యిక్కడికి వచ్చారు. పాలం విమానాశ్రయంవద్ద ఉపరక్షణ మంత్రులు సర్దారు సుర్జిత్‌సింగ్ మజీథియా, శ్రీ కొత్త రఘురామయ్య, నౌకాదళాధిపతి వైస్ అడ్మిరల్ ఆర్-డి- కటారి, రక్షణశాఖ కార్యదర్శి శ్రీ ఓ- పుల్లారెడ్డి ఇండియాలో బ్రిటిషు హైకమీషనరు శ్రీ మాల్కమ్ మాక్డోనాల్డు సెల్కిర్క్ ప్రభువుకు స్వాగతమిచ్చారు

మొన్ననే సెల్కిర్కు ప్రభువు సర్దార్ మజీథియా, శ్రీరఘురామయ్య గారలను సందర్శించారు. ఢిల్లీనుంచి బయలుదేరేలోగా, సెల్కిర్కు ప్రభువు ఉపరాష్ట్రపతిని, ప్రధాన మంత్రిని, త్రివిధ దళాల అధిపతులను సందర్శించారు. అక్టోబరు 3వ తేదీ ఉదయం రాజఘాట్ వెళ్ళి మహాత్మాగాంధి సమాధిపై పూలమాల వుంచారు.

అక్టోబరు 4న ఆగ్రాకువెళ్ళి లార్డు సెల్కిర్కు విమానంలో కొచిన్‌కు, ఆతర్వాత బొంబాయికి వెళ్ళారు. ఇండియాలో మొత్తం వారం రోజుల పాటు పర్యటనచేసి, ఆయన అక్టోబరు 8న విమానంలో బొంబాయినుంచి వెళ్ళిపోతారు.

కాశీవిశ్వవిద్యాలయం మూసివేత

న్యూఢిల్లీ, అక్టోబరు 7

కాశీవిశ్వవిద్యాలయం అక్టోబరు 8 నుండి మూసివేయబడవచ్చునని. తిరిగి పరిస్థితులు కుదుటబడినప్పుడే అదితెరవబడుతుందని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

విశ్వవిద్యాలయంలోని పరిస్థితులు అధ్వాన్నంగా ఉండటం, విద్యార్థులలో క్రమశిక్షణ ఏమాత్రం లేకపోవడం కారణంగా ప్రభుత్వం యీపని చర్యకు పూనుకొంటున్నట్లు తెలుస్తున్నది.

కేరళ అభివృద్ధి పథకాలు

61 వేల ఎకరాలకుపైగా సాగుకు సౌకర్యాలు

న్యూఢిల్లీ, అక్టో 7

కేరళలోనిమంపూజా, వలయార్, మంగళం ఇరిగేషను ప్రాజెక్టులకు, ఆమోదించిన యితర అభివృద్ధి పథకాలతో పాటు భారత ప్రభుత్వము ధన సహాయం చేసింది. కేంద్ర ప్రభుత్వము నుంచి ఋణ రూపంలో ధన సహాయం పొందిన పై మూడు ప్రాజెక్టులు కేరళలోని మలబార్ జిల్లాలో 61,600 ఎకరాలకు సాగు సౌకర్యాలు కల్పించగలవు.

కేరళ రాష్ట్రంలో 1957 - 58 లో ఆమోదించిన అభివృద్ధి పథకాల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం 100 లక్షల రూ. ల ఋణం మంజూరు చేసింది. అధికాహారోత్పత్తి పథకాలుమినహాగా యితర అభివృద్ధి పథకాలకు 1951 నుంచి 1958 వరకూ యీరాష్ట్రప్రభుత్వానికి 10,92,40,000 రూ.ల ఋణం ఇచ్చారు. ఇందులో 1957 - 58 కి మంజూరైన ఋణం వుంది.

కలపపరిశ్రమ పరిస్థితులు

త్రైపాక్షిక సమావేశంలో చర్చలు

న్యూఢిల్లీ, అక్టో 7

అంతర్జాతీయ కార్మిక సంస్థ ఆధ్వర్యాన జెనీవాలో 1958 డిసెంబరు 8 లగాయతు 19వరకూ జరుగు త్రైపాక్షిక, సాంకేతిక నిపుణుల సమావేశములో భారత ప్రతినిధులు కూడా పాల్గొనగలరు కలప పరిశ్రమలో ప్రమాదాలను నివారించడం, కార్మికుల శ్రేయస్సుకు తీసుకోవలసిన చర్యలు. కార్మికులు- యజమానుల సంబంధాలను గురించి యీ సమావేశములో చర్చలు జరుగగలవు

ఇండియా 1958 జాతీయ ప్రదర్శనం

నేడే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, అక్టోబరు 7

ఇండియా 1958 జాతీయ ప్రదర్శనానికి అక్టోబరు 8వ తేదీన భారత ప్రధాన మంత్రి అధికార పూర్వకంగా ప్రారంభోత్సవం చేస్తారు. ఈ ప్రదర్శనం అసలు అక్టోబరు 4వ తేదీనే ప్రారంభం కావలసి వుండెను.

1958 వ సంవత్సరపు భారత జాతీయ ప్రదర్శనాన్ని ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చురుకుగా జరుగుతున్నాయి. అమర్యాద 4 రోజులు వానలు కురవడంవల్ల పని నిలిచిపోయింది. అందువల్ల ఇప్పుడు అదనపు సిబ్బందిని నియమించి పనిసాగిస్తున్నారు. ప్రదర్శనాన్ని 25 భాగాలుగా విభజించి ఒక్కొక్క విభాగం పని చురుకుగా కొనసాగేటట్టు చూచే నిమిత్తం కొంతమంది అధికారులను నియమించారు.

అక్టోబరు 5 వ తేదీ ఆదివారం నాడు అపరాహ్ణం ప్రదర్శనాన్ని ప్రథమ పర్యాయంగా పత్రికా విలేఖరులు సందర్శించారు.

ప్రదర్శనం ప్రారంభోత్సవం అక్టోబరు 4 వ తేదీన జరుగుతుందని మొదట అనుకున్నారుగాని ఇప్పుడు ఈవారం ప్రారంభంలో జరపడానికి నిశ్చయించారు. ప్రధానమంత్రి ఈ ప్రదర్శనాన్ని ప్రారంభిస్తారు ఆయనతో సంప్రతించిన మీదట 8 తేదీని ప్రారంభోత్సవానికి నిర్ణయించారు.

కంటోన్మెంటు పనివారి జీతాల నిరాకరణ

రు. 6 కరువుభత్యం

యివ్వనందుకు నిరసనగా

సికింద్రాబాద్, అక్టో 7

రు. 6 నగర భత్యం యివ్వనందుకు నిరసనగా సికింద్రాబాద్ కంటోన్మెంటు పనివారు సెప్టెంబర్ నెలజీతం తీసుకోలేదు.

హైద్రాబాద్, సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్లు ఆగస్టు నెలనుండి యీ భత్యాన్ని తమ పనివారికిస్తున్నవి. కాని కంటోన్మెంటు బోర్డు యింకా వరకూ యివ్వలేదు.

(యు పి.ఐ)

సీతాఫల మండి ప్రభుత్వ కేంద్ర మాధ్యమిక పాఠశాల

హైద్రాబాద్, అక్టో 7

సీతాఫలమండి ప్రభుత్వ కేంద్ర మాధ్యమిక పాఠశాల విస్తరణ కార్యక్రమానికి సికింద్రాబాద్ మాజీ మేయర్ శ్రీ ముకుందదాస్ మలానీ నిన్న సాయింత్రం ప్రారంభోత్సవం చేశారు. మరో మాజీ మేయర్ శ్రీ బి. వి. గురుమూర్తి ఎం.ఎల్.ఏ. అధ్యక్షత వహించారు.

పాఠశాల విద్యాకమిటీ ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. వి. దీక్షితులు తన నివేదికలో పాఠశాల అభివృద్ధిని వివరిస్తూ అందు 720 మంది విద్యార్థులు, 20 మంది ఉపాధ్యాయులు ఉన్నారని చెప్పారు ఈ పాఠశాల అభివృద్ధికి దోహదం చేసిన శ్రీ గోపాలరావు ఎల్లోచె, డా॥ జి ఎస్. మేల్కోచె, మలానీలను అభినందించారు.

నేటి రాత్రి నేటి రాత్రి
మీ కుటుంబములకు అద్భుతమయిన ఆకర్షణ.
పద్మినీ పిక్చర్స్ (మద్రాస్)
సుహాగ్
(నృత్యములు గేవాకలర్‌లో గలవు)
తా॥ టి. ఆర్.రాజకుమారి, జమున, శివాజీ గణేశన్.
లిబర్టి & యాకుత్ మహల్
హైద్రాబాద్. హైద్రాబాదు.
నేడు 2 ఆటలు:- 6-30, మరియు 9-30 గం॥
(Cima) చిత్ర డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్.

విజయవంతమైన 14 వ వారము
శ్రీ ప్రొడక్షన్స్
మంచి మనసుకు మంచి రోజులు
(తెలుగు)
తా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, గిరిజ. రాజసులోచన.
సాగర్ రాజేశ్వర్
హైద్రాబాదు. సికింద్రాబాదు.
మరియు మార్కండేయ-వరంగల్, రామాటాకీస్-కొత్తగూడెం.
హనుమాన్-రాయ్‌చూర్.
(CIMA) రాజశ్రీ పిక్చర్స్. రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి
వినోద ప్రొడక్షన్స్
* మహాదేవి * (తెలుగు)
తా: సావిత్రి, ఎమ్. ఎస్. రాజం, చంద్రబాబు.
రహత్‌మహల్ ముషీరాబాద్.
నేడు 2 ఆటలు:- 6-00 మరియు 9-30 గం॥
మరియు భారత్ టాకీస్ భువనగిరి.
[Cima] పూర్ణా విడుదల

ఇంపైన 8 వ సంయుక్త వారం
పుష్పపిక్చర్స్ వారి,
* ఘర్ సంసార్ *
తా: నర్గిస్, బాల్‌రాజ్ సహానీ, రాజేంద్రకుమార్.
అశోక్ & మనోహర్
హైద్రాబాద్. సికింద్రాబాద్.
(Trupix) విజయ రిలీజ్.

2 రోజులు మాత్రమే
శోభనాచల "కీలుగుర్రం"
మినర్వా - సికింద్రాబాద్.
(CIMA)

7 వ వారము
ఆదర్శలోక్ సమర్పించు
'తీర్థయాత్ర'
(సతీ పూర్ణమాసి పవిత్ర గాథ)
తా॥ మహిపాల్, జైమాల, హీరాలాల్.
(ఇండియాలోని 300 పుణ్యస్థలాలు గేవాకలర్‌లో చూపబడును)
దర్శకత్వం: ఆదర్శ్. సంగీతం: సురేష్‌తల్వార్.
ప్యాలెస్ - హైద్రాబాద్. 10-10-58 నుండి మినర్వా సికింద్రాబాద్.
(Trupix) ప్రకాష్ పిక్చర్స్ విడుదల)

హెడ్డాఫీసు: ఫోన్ నెం. 6951. ఫ్యాక్టరీ ఫోన్: 8.02
"రామ్ డ్రెసెస్"
మెసర్స్: పేరొందిన రామ్‌దయాల్ సేడ్‌మల్ కంపెనీచే ప్రవేశపెట్టబడినది.
* సరసమైన ధరలు: * తగిన సైజు: * అందమైనవి: చాలకాలము మన్నునవి.
-: దొరకు ప్రదేశములు :-
రామ్‌డ్రెసెస్ సుల్తాన్‌బజార్ (కాప్స్) హైద్రాబాద్ (ఎ.పి) | బద్రిప్రసాద్, జోతిప్రసాద్ సిద్ధంబర్ బజార్, హైద్రాబాద్ (ఎ.పి) | కృష్ణా రెడిమేడ్ క్లాత్‌స్టోర్స్, కరీంనగర్. | బాసెట్టి నరసింగం జగిత్యాల్. | టి. మల్లయ్య పిచ్చయ్య నల్లగొండ.
(A. A)

హైదరాబాద్ రాక

మీ బాధా నివారణకొఱకు సంప్రదించండి.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి. ప్రపంచ ప్రఖ్యాత ఔషధము.

"నవరత్నకల్ప"

కనిపెట్టినవారు

హైదరాబాదు నందు ప్రతి నెల 10 వ తేదీన సా॥ 4-0 నుండి 7-30, 27 వ తేదీన సా॥ 4-0 నుండి 7-30 వరకు.

28 తేది ఉ॥ 7-30 నుండి మధ్యాహ్నం 12-30 వరకు.

శాన్‌మహల్ హోటల్ కింగ్‌కోఠిరోడ్.

(ఫోన్: 5591) నందు

కలిసి సలహా పొందవచ్చును. కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు.

గుండెజబ్బు, అజీర్ణవ్యాధులు, నెత్తురు వెడిపోవుట, లుకోడర్మా, బోదకాళ్లు, ఉబ్బసము, మొలలు, అతిమరుపు, హిస్టీరియ, అతిమూత్ర వ్యాధి, మొదలగు దీర్ఘవ్యాధుల నిర్మూలనకు

"నవరత్నకల్ప" వాడండి.

Navaratna Kalpa Pharmacy
Jalandhar City (India)

నూతనోద్ధరణలు

గుజ్జా బుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంటు

టెలిఫోన్ నెం. 4941

హైదరాబాదు, అక్టోబరు 7

120 - కేజీల. పల్లాఒక్కంటికి	
దొడ్డుబియ్యం	56-0-0 61-0-0
సెంబర్లు	58-8-0 62-0-0
పొంబర్లు	67-8-0 70-0-0
జూకలు	33-0-0 47-0-0
తరంగల్ పాం॥	69-0-0 72-0-0
కందులు పెద్దవి	63-0-0 64-2-0
కందులు చిన్నవి	58-0-0 60-0-0
మినుములు	49-8-0 50-0-0
పెసలు	55-0-0 58-0-0
శెనగలు	45-0-0 52-0-0
ఫిపట్లు కొ॥	56-0-0 59-4-0
తెల్లజొన్నలు	41-8-0 43-0-0
పచ్చజొన్నలు	57-0-0 39-0-0
మిరపకాయలు	155-0-0 195-0-0
పసుపు	55-0-0 58-0-0
పుల్లిగడ్డ కొ॥	13-8-0 25-8-0
చింతపండు కొ॥	65-0-0 90 0-0
పల్లపులువలు	64-0-0 65-0-0
తెల్లనువ్వులు	100-0-0 105-0-0
పల్లలు	39-0-0 40-0-0
బోధన్ శక్కర (సం॥15)	105-8-0
పెద్దకందిపప్పు	80-0-0 85-0-0
చిన్నకందిపప్పు	75-0-0 78-0-0
పెసరపప్పు	68-0-0 71-0-0
పెసరపప్పు	75-0-0 85-0-0
మినుపప్పు	65-0-0 70-0-0
అంకపిండి	71-9-0
ఆముదాలు	61-0-0 63-0-0
యేర్రమప్పులు	97-8-0
యిలాతి శాయచిన్న	40-0-0 57-0-0

12 తెర్ల మణుగు

అల్లం	7-0-0 8-0-0
తెల్లిగడ్డ	11-0-0 13-8-0
జిల్కునూనె	18-0-0
ఆలుగడ్డలు	5-0-0

ఈప్రకారము యీరోజు యినచు ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పిన కొంపవచ్చును.

శ్రీ వత్స ప్రొడక్టు

సి. బి. కాంప్లెక్స్ ఎలిగ్జిర్

లివర్ & ఈస్టుల ఆహారపదార్థములు కరికాపాపయ ప్రోటియోలిటిక్ ఎంజిమన్స్, బి 1 బి 2 మరియు సి విటమినులు మరియు కాల్షియమ్, ఫెర్రాస్ ఐరన్ మరియు ఫాస్ఫరస్ ఔషధ దినుసుల కలయికచే తయారుచేయబడిన అత్యుత్తమ ఔషధము.

హైదరాబాద్ రాష్ట్రమంతటికి ఏజంట్లు:

ఆంధ్రా కెమికల్ సప్లైస్

బి జి స్టేషన్‌రోడ్ (ఆబిడ్స్) హైదరాబాద్ (ఎ. పి)

ఆదిలాబాద్ జిల్లాలో శ్రీజె.వి. 'పదయాత్ర'

ప్రజలయిబ్బందుల్ని తొలగించడానికి విద్యుచ్ఛక్తి, నీటి పారుదల మంత్రి హామీ

ఆదిలాబాదు, అక్టో 7

విద్యుచ్ఛక్తి, నీటి పారుదల శాఖా మంత్రి శ్రీ జె. వి. నర్సింగరావు గారు గాంధీజయంతి రోజున యిక్కడి గాంధీచౌక్‌వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మంత్రి హరిజన శ్వాట్టర్సును సందర్శించారు. అక్కడిప్రజలు సమీపంలోని చిన్ననది వరదలకు తమ శ్వాట్టర్సు మునిగిపోతున్నట్లు మంత్రికి చెప్పారు.

కలక్టర్‌తో సంప్రదించి ఆ ప్రజలకు మరోచోట స్థలాన్ని కేటాయించడానికి మంత్రినిర్ణయించారు. దీనికిప్రజలు సమ్మతించారు

మంత్రి ఉన్నత పాఠశాల భవనాన్ని సందర్శించి విద్యార్థులు, హరిజనుల సమావేశాలలో ప్రసంగించారు.

స్థానిక కాంగ్రెసు నాయకులు, తదితరులతోకలసి మంత్రి గాంధీ చౌక్‌నుండి "పదయాత్ర"ను ప్రారంభించారు. పొన్నేరి దగ్గరకు రాగానే గ్రామం వెలుపలనే అనేకులు చేరి మంత్రికి ఘనస్వాగతమిచ్చారు. ఆయన అక్కడి ప్రజల నుద్దేశించి ప్రసంగించి స్థానికప్రజలు సమర్పించిన మెమోరాండాలు స్వీకరించారు. సుమారు 100 ఎకరాల భూమికి నీటిని సరఫరా చేయగల నాలుగు నీటివనరులున్నవనీ, అయితే వాటికి మరమ్మతు అవసరమనీ మంత్రికి విన్నవించారు. ఈ విషయాన్ని పరిశీలిస్తానని మంత్రి హామీ యిచ్చారు. హరిజన గృహాల్ని కూడ మంత్రి సందర్శించారు శ్రాగనీటి సరఫరాకై హరిజనులుఅభ్యర్థించారు. ఒక చెరువు నిర్మాణానికి అయ్యే ఖర్చులో మూడోవంతును భరించగలమని గ్రామస్థులన్నారు, త్వరితంగా యీపథకాన్ని అమలు జరిపించాలని అక్కడి బి. డి. ఓ. కోరబడినాడు. పొన్నేరిలో మహిళామండలికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు. పొన్నేరి గ్రామ ప్రజలు మండలి కాంగ్రెసుకు ఒకపర్సును బహూకరించారు.

మంత్రితదితరులు బోథ్‌గ్రామానికి నడచి వెళ్ళారు. హరిజనగృహాల్ని సందర్శించిన తరువాత మంత్రి గ్రామస్థుల పెద్దసభలో ప్రసంగించారు.

గ్రామస్థులకు యిండ్లను నిర్మించేందుకు క్రిందివారు భూమిని దానం చేశారు. శ్రీయుతులు వెంకటరెడ్డి 8 ఎకరాలు, రాములు ఎకరంనర, రేవజీ ఎకరంనర, పోతరెడ్డి ఎకరంనర.

మంత్రి తదితరులు శాలినడకను పోచేరా గ్రామానికివెళ్ళారు. గ్రామంసి వార్ల లో మంత్రికి ప్రజలు ఘనస్వాగతమిచ్చారు. ఆదిలాబాద్ వెడుతూ ఆయన రామ్‌పూర్ గ్రామములో కొన్ని నిమిషాలు ఆగి వర్షిపడగా తమగ్రామం మునిగిపోతున్నదని గ్రామస్థులు చెప్పినదాన్ని మంత్రి విన్నారు.

వివిధ గ్రామాలలో ప్రజలు తనకు చెప్పిన యిబ్బందుల్ని తొలగించడంలో సత్వర నిర్ణయాల్ని గైకొనాలని జిల్లా అధికారుల సమావేశం జరిపి మంత్రి ఉద్బోధించారు. ఆదిలాబాద్ సైన్సు కళాశాలలో తనగౌరవార్థం ఏర్పాటు చేయబడినవిందులో మంత్రి పాల్గొన్నారు. ఆరీఫ్‌ఖాన్, (ఎం.ఎల్.సి) ఏర్పాటుచేసిన సమావేశానికి మంత్రి అధ్యక్షత వహించారు.

తన పదయాత్రసందర్భంగా మంత్రి అక్టోబర్ 3 వ తేదీన బోథ్, ఉట్నూరు తాలూకాలలో పర్యటన జరిపారు. ఆ యన పర్యటించిన అన్ని చోట్ల ప్రజల యిబ్బందుల్ని విని వాటి నివారణకు తగు చర్యల్ని గైకొంటానని మంత్రి వాగ్దానం చేశారు.

నిర్మల్ తాలూకాలోని మాయాపురం, కంజూరా తదితర గ్రామాలలో అక్టోబర్ 4వ తేదీన మంత్రి "పదయాత్ర జరిపారు. అస్పృశ్యతను తొలగించవలసిందిగా తన ప్రసంగాలలో మంత్రి ఉద్బోధించారు.

(ఎ.ఎస్.ఎస్)

గోరక్షా అనశన్ సమితి

హైదరాబాద్, అక్టో 7

ఆంధ్ర ప్రదేశ్‌లో గోవధ నిషేధానికి 41 రోజులు నిరశనదీక్షను బూనిన స్వామీ రామచంద్ర వీర్‌ను గోరక్షా అనశన్ సమితి అభినందించినది. రాష్ట్రశాసనసభముందుగల గోవధ నిషేధ బిల్లు త్వరితంగా ఆమోదింపబడగలదని ఈ సమితి ఆశిస్తున్నది.

.....

రెవిన్యూ శాఖా మాత్యులు

శ్రీ కళా వెంకటరావు అక్టోబరు 9వ తేదీ గుడివాడనుండి పిలూరు బయలు దేరుతారు. ఆరోజు సాయంత్రంవారు విజయవాడ వస్తారు. 15వ తేదీ వారు నిజాంసాగర్ వెళ్ళి మదనూరు నందర్శించి 17 వ తేదీ నగరానికి తిరిగి వస్తారు.

వైదికవిద్యా విధానం

శ్రీ శిరోమణి నూకల సత్యనారాయణ శాస్త్రిగారి ప్రసంగం

నల్లగొండ, అక్టో 7

ఈమధ్య నల్లగొండ బేసిక్ ట్రైనింగ్ స్కూలుసూపరింటెండెంటు ఎన్ ఎస్. శాస్త్రి (ఎమ్. ఎ. ఎల్. ఎల్. బి)గారి అధ్యక్షతన ట్రైనింగ్‌లో నున్న ఉపాధ్యాయుల నుద్దేశించి శ్రీ మాకల సత్యనారాయణ శాస్త్రి గారు "వేదముల యొక్క స్థూల స్వరూపము" అను విషయముపై ఉపన్యసించిరి.

వేదములు అపౌరుషేయములని ప్రాచీనుల అభిప్రాయము. దానికితగిన శాస్త్రాధారములతో వారు దానిని ఋజువుచేసియున్నారు వేదములు భగవంతుని నిశ్వాసలనుండిఅప్రయత్నముగా వెలువడినవి. "యస్యనిశ్వసితం వేదాః" అని యున్నది. వేదములు అనంతములు "అనంతావై వేదాః"అని శ్రుతి నుడవుటచే సత్రమాణము దీనిని ధ్రువపరచుటకు భాష్యాద్యోపాఖ్యాన కథను వేదాధారముగా నుడివిరి.

వేదములు సంహిత, బ్రాహ్మణము, అరణ్యకము, పారతుద్రము (పరాయితము) ఉపనిషత్తులను విభాగములను కలిగియున్నవి. వీనికి కర్మలయందే వినియోగము. ఆకర్మలు 48విధములు వానినే అష్టాచత్వారింశత్సంస్కారములనెదరు ఈ కర్మలు తండ్రిచేయనవి కొన్ని తాను చేసికొనునవి కొన్ని కుమారునిచే చేయబడునవి. ఇవి నిత్యములు, నైమిత్తికములు, కామ్యములు నిషిద్ధములను భేదములకలిగియుండును.

ఈకర్మలను చేయించువారికి ఋత్విక్కులని పేరు వారు పదునెనమండుగురు నాలుగు విభాగములుగా నుందురు. అధ్వర్యుడు యజుర్వేద మంత్రములతోను, హోత ఋగ్వేద మంత్రములతోను ఉద్గాత సామవేద మంత్రములను బ్రహ్మ పై మూడు వేదములు మంత్రములతో నుకర్మలను చేయుచుందురు.

తరువాత శ్రీ శాస్త్రిగారు నాల్గు వేదములనుండి కొంత భాగమును వేదవరమము చేసి ఉపాధ్యాయ బృందము నానంద వారాశిలో నోలలాడించిరి.

మరల మధ్యాహ్నము సభ 1 గంట నుండి ప్రారంభింపబడి 2 గంటలకు సమాప్తం చేయబడినది. దానినిప్రారంభిస్తూ "పూర్ణమదః పూర్ణమిదం"అను మంత్రమును సోదాహరణముగా వివరించిరి. ఒక సున్నలో ఎన్ని సున్నాలు కలిపిన, లేక తీసివేసినను, భాగించినను గుణించినను శబ్దము ఒక పూర్ణాన్నే స్వారమే. అదేభగవంతునిస్వరూపము, అది అనిర్వచనీయము. ఒక అమస్వారమును మనముచ్చరింపలేము కనుకనే అది అనిర్వచనీయము.

బిందువులు మూడువిధములు. శుక్ల బిందువు. శోణబిందువు - మిశ్ర బిందువు ఇవియే విసర్గము రూపము. వీని సంయోగము వలననే మానవ శరీరము జనించుచున్నది. అదేవిధముగా బిందువునుండియే వర్ణమాల పంచయోనుల నుండి ఉద్భవించినవి. అ, ఇ, ఉ, ఋ, ఌ; ఈఅయిదింటికి పంచయోనులనిపేరు. వీనినుండియే 50అక్షరములు జనించినవి. సర్వ శాస్త్రములకు వర్ణమాలయే మూలాధారము. ఆశాస్త్రముల విజ్ఞానము సంపాదించుటకును మానవుడే అర్హుడు. దానిని సాధించుటకు 5 వ సంవత్సరమున అక్షరాభ్యాసము చేయబడుచున్నది. మనపూర్వులు దృష్టిపారమార్థికమైనది. కనుకనే అతనికి జీవావాసము అక్షరాభ్యాసము నుండియే చేయబడుచున్నది. ఓం నమశ్శివాయ, అను శివపంచాక్షరీ మంత్రముతోనే అక్షరాభ్యాసము జరుగుచున్నది. పాశ్చాత్యుల దృష్టి ఐహికమైనది. అనగా మన మహర్షులు జి.ఓ.డి.-గాడ్‌తో అక్షరాభ్యాసమును చేయగా దానికి విపర్యయముగా డి-ఓ-జి డాగ్ అని హూణులారంభించుచున్నారు

ఎనిమిదవ సంవత్సరమున ఉపనయనము చేసి వేదాభ్యాసమునకు అధికారమిచ్చుచున్నాడు. ఈ సంస్కారము బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులకు మాత్రమే యుండెడిది. ఇతరులకువిజ్ఞానము కలుగుటకై పురాణములును సులభశైలిలో కథారూపముగా విజ్ఞానము బోధింపబడినది. ఉపనయనము పూర్తియగునంతనే వటుడు ఆచార్యాధీనుడగును గురుకులమునకు పోయి గురుశుశ్రూషలను చేయుచు 8రి సంవత్సరముల వఱకు విద్యల నభ్యసించును.

గురువు వాత్సల్యము, క్షమ సహిష్ణుత, క్రోధరాహిత్యము, బోధసామర్థ్యము సంక్షేపకథనము నందును నేర్పును గలిగి నిస్వార్థ బుద్ధితో శిష్యులకు విద్యాబోధనము చేయుచుండెను. శిష్యునికి ముఖ్యముగా నుండవలసిన గుణములు కలవు. శ్రద్ధ శ్రవణము మననము, నిదిధ్యాసనము ఆజ్ఞాకారిత్వము, భక్తి, వినయము, విశ్వాసము మొదలగు గుణములు కలిగియుండవలెను మహారాజులు గురుకులములకు తగిన ధనసహాయమును చేయుచుండెడివారు. ఆనాడు గ్రంథ సామగ్రి గానీ వ్యయముగానీ లేకయే విద్యలు నేర్పబడుచు ముఖ పాఠముగా నేర్పబడుచుండెడివి. ఇట్లు ప్రతి గ్రామమునకు, లేదా రెండు గ్రామములొక టిగా నివిద్యాభ్యాసమునకు చిన్న గురుకులములుండుటచే విద్యార్థులు దూర పట్టణములకు పోవలసిన అవశ్యకత లేకుండెడిది. 10 వేలమంది శిష్యులకు అన్నవస్త్రాదులోసగుచు విద్యాదానము చేసినవానికి (కులపతి) యను బిరుదము లభించెడిది. కణ్వుడు కులపతియని శాకుంతలమున వర్ణింపబడినది. తక్షశిల, నలంద, ధాన్యకటకము మొదలగునవిట్టివిశ్వవిద్యాలయములే. ఆనాడు స్త్రీలకు కూడ విద్యాభ్యసనమునకు తగుస్థానమునిర్ణయింపబడినది. విద్యలనుపూర్తి చేసినపిమ్మట స్నాతకావ్రతములేకసమావర్తనము (కాన్వొకేషను మీటింగు) జరుపుచుండెడివారు. దానిలో గురువుశిష్యునికి సత్యంవద, ధర్మంచర మొదలగు నియమములను బోధించును. పిమ్మటఆశిష్యుడు గృహస్థాశ్రమమున ప్రవేశించితానుగురువై కొందరు శిష్యులను తయారు చేయుచుండెడివాడు.

దీనినుండి ప్రాచీన విద్యావిధానమునకు ఆధునిక విద్యావిధానమునకును గల భేదమును గ్రహింపగలుగుచున్నాము అని చెప్పి శాస్త్రిగారు విరమించిరి.

పిమ్మట తమ తెలుగు సామెతల నుండి కొన్ని పద్యములను కావ్య పఠనమునుచేసిరి. వారువ్రాసిన నాటికలు "ఎత్తుకు పై యెత్తు", ఒకే జన్మలో మూడవతరాల నుంచి కొంత చదివి వినిపించిరి

ఉపాధ్యాయులు 180 మంది తలకొక పుస్తకమును తెలుగు సామెతలను తీసికొని శ్రీ శాస్త్రిగారికి తోడ్పడిరి. మరియు నాటికలు తయారుగావే పంపుమనియు ప్రార్థించిరి

పిమ్మట శ్రీ శేషాచారిగారి ధన్యవాద సమర్పణతో సభ ముగిసినది.

భారతీయసాహిత్యంపట్ల సోవియట్ పాఠకుల ఆదరణ

మాస్కో, అక్టోబర్ 7

భారతీయ కవులకూ, గద్యరచయితలకూ సోవియట్ దేశంలో అనేకమంది పాఠకులున్నారు. తమ మిత్రులైన భారత ప్రజల జీవితంగురించి ఎక్కువగా తెలుసుకునేందుకై కొత్త పుస్తకాలకోసం వారు హతతహలాడుతున్నారు. "తాష్కెంట్ స్కాయా ప్రవ్దా" అనే పత్రికలో ఆధునిక భారతీయ సాహిత్యం గురించి వెలువడిన వ్యాసంలో యీవిషయం తెలియజేయబడింది. అందులో యింకా యిలా వుంది.

భారతప్రజల జాతీయ విముక్తి వుద్యమ ప్రభావంలో అభ్యుదయ భారతీయ సాహిత్యం పుట్టిపెరిగింది. ప్రాచీన సాహిత్యపు ఉత్తమ సాంప్రదాయాలను అనుసరిస్తూ అది ప్రజాసామాన్యంలోకి చొచ్చుకుపోతూంది అది సామాన్య ప్రజల జీవితంనుండే తన రచనావస్తువును స్వీకరిస్తూంది. సామ్రాజ్యవాద జాతీయ వ్యతిరేక శక్తులపై విజయం సాధించగలమనే భారతీయ రచయితల విశ్వాసంవారి సమకాలిక రచనలకు ఒకలక్షణంగా వుంది

భారతీయ సాహిత్యం సాధించిన విజయాలకు రవీంద్ర వాధ్‌టాగూర్ బంకిమ్‌చంద్ర చటర్జీ, ప్రేమ్‌చంద్‌ల వంటిసాహితీవేత్తలేచారకు కారణం అధునిక భారతీయ అభ్యుదయ సాహిత్యం ప్రపంచశాంతి వుద్యమ అగ్రశ్రేణిలో నిలబడివుంది. భారతీయ సాహిత్యంలో యీవుద్యమం ప్రతిభాశాలియైన బంగాలీకవి సుశాంత భట్టాచార్య ప్రారంభించారు. భారతీయ రచయితలు తమ రచనలలో వ్యక్తంచేసిన శాంతిపోరాటానికి, అంతర్జాతీయ మైత్రికి, సామ్రాజ్యవాద దురాక్రమణకు వ్యతిరేకంగానూ సాగే పోరాటంతో సంబంధముంది.

పంచ శిశుదినోత్సవం

హైదరాబాద్, అక్టోబర్ 7

నవంబర్ 14 వ తేదీన భారత శిశు సంక్షేమ కౌన్సిల్ వారు పంచశిశు సంక్షేమాన్ని జరుపదలుస్తున్నారు. ఈ సందర్భంలో విద్యార్థుల ఒక ఊరేగింపుగూడ తీయబడగలదు.

....—

దివ్యజీవన సమాజము

హైదరాబాద్, అక్టో 7

9-10-58 గురువారం సా॥ 6గంటలకు హైదరాబాదు నగరమందు అఫ్‌జల్ గంజ్‌లో బుద్ధశిల్ప విగ్రహాలయములో దివ్యజీవన సమాజపు కేంద్రము ఒకటి కొత్తగా స్థాపింప బడగలదు. భక్తులందరు ఈప్రారంభోత్సవ కార్యక్రమమునందు పాల్గొనవలెనని శ్రీ బి. రామ్‌దాస్ గారు కోరుచున్నారు.

జ్యోతిర్వేద సంసత్

తృతీయ సమావేశము

సికింద్రాబాద్, అక్టోబర్ 7

స్థానిక మోండాబజారు ధర్మశాలలో 5 వ తేదీని శ్రీ వేలూరి సుబ్రహ్మణ్య సిద్ధాంతిగారి అధ్యక్షతన పై సమావేశము జరిగింది. పలువురువిద్వాంసులు జ్యోతిషమునుగూర్చి. పంచాంగములను గూర్చి ఉపన్యసించారు.

కాలస్వరూపియగు భగవంతుని తెలిసికొనుటకు జ్యోతిశ్శాస్త్రమొక్కటే సాధనము కావున సిద్ధాంతులెల్లరు సృష్టగ్రహగణితముచే కాలపురుషుని కలరూపు విశదపరచ వలసియున్నదని అనుములరామనాథశాస్త్రి వక్కాణించారు.

ప్యారకపు రామాచార్యులు జ్యోతిశ్శాస్త్రము యొక్క ఆవశ్యకతను తెల్పి సూర్యాది గ్రహగతులను, అజవీథి-గజవీథి మున్నగు వివరములను పేర్కొని సర్వారంభములకు అనుసరణీయమైన పంచాంగమును సశాస్త్రీయమైన పద్ధతులతో ప్రకటించుట ఈ జ్యోతిర్వేద సంసత్తులోని సభ్యులందరికి ముఖ్యవిధి అన్నారు.

శ్రీమాన్ రామానుజస్వామిగారు భిన్నవిధానములతో కూడియున్న ఇప్పటి పంచాంగములపై ఆధారపడి ఫలములు చెప్పుటలో వచ్చే ఇబ్బందులను పేర్కొన్నారు. ప్రభుత్వము వారైనను ఇదమిత్థముగా దీని నిర్ణయము గావించలేదనియు దీని నిర్దిష్ట విధానమును జ్యౌతిషికులు సంఘీభావముతో సాధించవలసియున్నదని వివరించారు.

రంగపాయి (సికింద్రాబాద్ మాజీ మేయరు) "పాశ్చాత్యులు నూతనముగా ప్లుటో, నెప్ట్యూన్, యురేనస్ అను గ్రహములను గుర్తించి వాటి సంచార, దృష్టి ఫలితములను వివరించారు. జాతక భాగములో భావస్ఫుట గణితము పాశ్చాత్యులు చక్కగా నిరూపించారు. కావున మనవారు కూడ శ్రీపతి గణితాదులవల్ల కలిగే శ్రమను గుర్తించి పాశ్చాత్య పద్ధతిలోని సారాంశమును గ్రహించి ప్రామాణికముగా ఉండే ఒక మార్గమును రూపొందించేయెడల లోకోపకారముకాగల"దనియు, దృక్సిద్ధగణితమే తగినదనియు అభిప్రాయమిచ్చారు.

డా॥ దివాకర్ల వెంకటావధానిగారు మన పూర్వులు దివ్యదృష్టితో యథార్థమును ప్రకటించారు. పాశ్చాత్యులు ప్రత్యక్ష ప్రమాణ సిద్ధమైన విషయములను వ్యక్తపరిచారు. కావున నేటి మేధావులు రెంటిలోను అనుభవమునకు సరిపోవు అంశములను గ్రహించి తమ వ్యాసంగమును నెరవేర్చుకొనదగునని దృఢసిద్ధ ప్రామాణ్యమును ఆమోదించారు.

శ్రీశాస్త్రిల విశ్వనాథశాస్త్రిగారు వేదాంగమైన జ్యోతిశ్శాస్త్రమును, అతీంద్రియ విషయముల వివరింపగల ఈశాస్త్రమును కేవల ప్రత్యక్ష ప్రమాణములచేతనే నిర్ణయించుట ఎంతసమంజసముగా ఉండునో ఆలోచించి చూడవలసినదని సదస్యులను కోరారు ప్రభుత్వమువారు ఇట్టి శాస్త్రము విషయమున జోక్యము కలిగించుకొన్నప్పుడు సాకల్యముగ చర్చలు జరిపించదగును గాని ఏకపక్ష వాదముతో విషయనిర్ధారణ చేయటం సమంజసముగాలేదని వాక్రుచ్చారు.

అధ్యక్షులవారు ఉభయవాదములను మన్నించి ఏదృక్కోణముతో చూచినప్పుడు అదేయుక్తమనిపించునో దాని జ్యోతిశ్శాస్త్రమునకుగల 32 కళలలోను సంపూర్ణప్రజ్ఞ గలిగి సూర్యసిద్ధాంత రీత్యాప్రకృతోపయోగియగు కరణ గ్రంథమును రచించినసేనాని సమస్య పరిష్కరింపబడదనిసెలవిచ్చిరి. శ్రీమాధవశర్మగారు, ఉపాధ్యక్షులు కృతజ్ఞతలు వెల్లడించారు.

కృత్రిమంగా మందుల తయారీ

కిషినెవ్ (పశ్చిమఉక్రెయినో), అక్టోబర్ 7

ఉష్ణప్రాంతాలలో పెరిగే ఒకరకం చెట్టు ఆకులనుండి సాధారణంగా లభించే కురారైన్ అనే మందును సోవియట్ శాస్త్రజ్ఞులు చరిత్రలో తొలిసారిగా కృత్రిమంగా తయారు చేశారు. ప్రొఫెసర్ నికొలై ప్రిమొబ్రాజెన్‌స్కీ, కిషినేవ్‌లో వృక్ష రసాయనిక పదార్థాలగురించి జరిగిన సభలో యీవిషయం తెలియజేశారు.

కురారైన్‌అనేమందు శస్త్రచికిత్సలో ఎక్కువగా వాడుతారు ఈశాస్త్రజ్ఞుడు గ్లుకోమా అనే నేత్రవ్యాధి చికిత్సకు ఉపయోగించే పిలోకార్పైన్ అనబడు మందునుకూడా కృత్రిమంగా తయారుచేశారు. ఈమందు తయారు చేయడానికి పారిశ్రామిక యంత్రం డిజైన్ చేయబడుతుంది. -(టాస్)

వెలుటూరు ఉన్నిపారిశ్రామిక సహకార సంఘం

వెలుటూరు, అక్టోబర్ 7

వెలుటూరు ఉన్నిపారిశ్రామిక సహకార సంఘ ప్రథమవార్షిక మహాసభ ఈమధ్యజరిగినది పి. రాజమల్లయ్యగారి కరకమలములచే ధ్వజారోహణ చేయబడెను రాజమల్లయ్యగారు పారిశ్రామికుల అభివృద్ధివిషయమై వివరముగా విశదీకరించిరి.

ఈమహాసభకు చింతల యల్లప్పగారు అధ్యక్షతవహించిరి.

కార్యదర్శి శ్రీ చింతలసాయన్నగారిచే 1956-57-58 సం॥ నివేదిక చదవబడెను. నూతన కార్యవర్గమునకు ఈక్రింది సభ్యులు ఎన్నుకోబడిరి:

జమిబుచ్చన్న అధ్యక్షులు, డోలు వీరప్ప ఉపాధ్యక్షులు, రేకులపాటి సాయన్న కోశాధిపతి, చింతలసాయన్న కార్యదర్శి. కార్యవర్గ సభ్యులు:- మూలమల్లిలింగయ్య, చింతలబుర్రన్న, మదిరెమల్లయ్య, ఆవులబుడ్డన్న, పాలెవర్సప్ప, చెర్ల నాగప్ప, మాదనూరి చంద్రయ్య.

—....

జనసంఘ మహాసభలు

హైదరాబాద్, అక్టోబర్ 7

అఖిలభారత జనసంఘ వార్షికోత్సవం అక్టోబర్ 27,28,29 తేదీలలో బెంగుళూరులో జరుగుతాయని నేడిక్కడ తెలియవచ్చింది.

జనసంఘ ప్రధాన కార్యదర్శి పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ రేపు సాయింత్రం 6 గంటలకుప్రకాశగిర్జీలోతీలో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

—

ఆర్థిక శాఖామాత్యులు

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి అక్టోబరు 7వ తేదీ రాత్రి హైల్లోబియలుదేరి తెనాలి, నర్సరావుపేట, చీరాల ప్రాంతాల పర్యటనకు వెళ్తారు. తిరిగివారు 10వ తేదీ హయిదరాబాదు వస్తారు.

.....

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిద్దంబర్ బజార్, ఫోన్. నెం- 4890

హైదరాబాదు, అక్టోబరు 7

బంగారం		107-4-0
ఆర్నోక్ చీపులు		107-8-0
సవరణ		71-0-0
వెండి	100 కి	186-8-0
చిల్లర	తు.కి.	1-14-0

నాటకకళ పునరుద్ధరణ

నాటక వారోత్సవాలను ప్రారంభిస్తూ డాక్టర్ కేస్కార్ అభిభాషణ

బొంబాయి, అక్టో 7

"నాటకాల పురోభివృద్ధికీ, నాటకకళ పునరుద్ధరణకూ ఆకాశవాణి ప్రముఖ పాత్రను వహించాలి భారతీయ నాటకరంగం అభివృద్ధికి గుజరాత్, మరాట్వాడాలో విశేషంగా తోడ్పడ్డాయి"అని కేంద్ర ప్రభుత్వ సమాచార, ప్రసార శాఖ మంత్రి డాక్టర్ బి. వి. కేస్కార్ ఆకాశవాణి బొంబాయి కేంద్రం నుండి ఏర్పాటుచేసిన నాటక వారోత్సవాలను మొన్న ప్రారంభిస్తూ అన్నారు.

సినీమాలు బహుళ ప్రచారంలోకి వచ్చి, నాటక శాలలన్నీ దాదాపుగా సినిమావీధర్శన కేంద్రాలుగా మారిపోవడం వల్ల, రంగస్థల నాటకాలు కాగా తగ్గిపోయాయనీ, యీనాడు రంగస్థల నాటకాలుదిగనాసిల్లిపోయాయనీ, డాక్టర్ కేస్కార్ అన్నారు.

సాంస్కృతిక, సాహిత్య విషయాల పట్ల ప్రజాభిరుచిని పెంపొందించడానికి నాటకం శక్తిమంతమైన సాధనమనీ అందువల్ల నేఅన్ని చోట్ల రేడియో కార్యక్రమాలలో నాటకానికి ప్రముఖస్థానం యివ్వడం జరుగుతున్నదనీ రేడియో నాటికలు ప్రదర్శించే తీరు, రంగస్థల నాటకాలు ప్రదర్శించే తీరు వేరైనా, అవి ఒకే సంప్రదాయానికి చెంది పరస్పరం సంబంధంకలిగి వున్నట్టి వేనసీరంగస్థలనాటకం ఆధారంగానే రేడియోనాటకాన్నికూడా పొందించాలనీ నాటకకళ పునరుద్ధరణ ఆకాశవాణి అభివృద్ధి కార్యక్రమంలో ప్రముఖ అంశం కావాలనీ ఆయన పేర్కొన్నారు.

ప్రజలకునాటకాలపై మోజులేదని అర్థంకాదు నా అనుభవాన్నిబట్టి ప్రజలు రంగస్థల నాటకాలను యింతకుముందువలెనే ఆనందిస్తారని గట్టిగా చెప్పగలను. నాటకకళ పునరుద్ధరణను స్థిర సంకల్పంతో కొనసాగించి, సక్రమమైన నాటకశాలలను ఏర్పరచి, తదితర అవసర చర్యలను తీసుకుంటే మనలోవున్న సౌందర్య పిపాసను, సంస్కారాన్ని, కళలను ఏకముఖంగా వ్యక్తం చేయగల యీ నాటక కళ తిరిగ పూర్వదశను అందుకోగలదు అని డా॥ కేస్కార్ తెలిపారు.

...—

[1 వ పేజీ తరువాయి]

సాధించ గలిగినందుకు సంతసిస్తున్నావన్నాడు.

ఈవేళకొందరుప్రతినిధులు ప్రధాని శ్రీ నెహ్రూతో కలిసి విందు గుడిచారు. (యు.పి.ఐ.)

తాయిలాండ్‌లోనిరష్యా అటాచీ, టాస్ విలేఖరి

దేశం విడిచి వెళ్లిపోవాలని తాయ్ ప్రభుత్వ ఉత్తర్వు

బాంకాక్, అక్టో 7

బాంకాక్‌లోని సోవియటుఅటాచీ, టాస్ విలేఖరులు తక్షణమే తాయిలాండ్ నుండి వెళ్ళిపోవాలిందిగా నేడు తాయిలాండ్ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది

దేశ బహిష్కరణకుముందు టాస్ విలేఖరి అరెస్టుకు కూడా తాయ్ ప్రభుత్వం పూనుకున్నది.

నీరిరువురూ తాయ్‌లాండ్ శాంతి భద్రతలకు భంగంవాటిల్లగల కార్యకలాపాల్లో పాల్గొంటున్నందున యీ శీఘ్రచర్య గైకొనవలసి వచ్చినట్లు ఒక ప్రకటనలో వెల్లడింపబడింది.

.....

పులిపిల్లతో కలిసి మంత్రుల ఫొటో

పురోద్యానం, జూలసందర్శన

హైదరాబాద్, అక్టో 7

వన్యమృగ సంరక్షణ వారోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి శ్రీ కె. వి. నరసింగరావు, వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి, ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు పబ్లిక్ గార్డెన్సులోగల జూను సందర్శించారు.

జూ సూపరింటెండెంటు శ్రీ అఖల్ వారిని ఆహ్వానించి పురోద్యానాన్ని జూ విశేషాను చూపించారు. మంత్రులు జూను చూసి సంతసాన్ని వ్యక్తపరిచారు.

తర్వాత వీరంతా కలిసి ఒక చిన్న పులిపిల్లతో పాటు ఫొటో తీయించుకున్నారు.

(ఎ. ఎస్. ఎస్.)

...—

మంచిర్యాల మునిసిపల్ అధ్యక్షునిపై అవిశ్వాస తీ